

పిఎం ఆవాస్ యోజన పత్రాలు అందజేత

ప్రజాశక్తి - శ్రీకాకుళం అర్బన్

ప్రధానమంత్రి ఆవాస్ యోజన 2.0 కార్యక్రమాన్ని వర్చువల్ విధానంలో ఒడిశాలోని భువనేశ్వర్ నుంచి ప్రధాని నరేంద్ర మోడీ మంగళవారం ప్రారంభించారు. కలెక్టరేట్ నుంచి కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్‌తో పాటు ఎమ్మెల్యేలు గొండు శంకర్, ఎన్.ఈశ్వరరావు హాజరయ్యారు. జిల్లాలోని 20 మంది లబ్ధిదారులకు పిఎం ఆవాస్ యోజన పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ మాట్లాడుతూ జిల్లాలో గృహ నిర్మాణాలు పలు దశల్లో ఉన్నాయన్నారు. లబ్ధిదారులకు ఇసుక, సిమెంట్ సమస్యలు ఉంటే దృష్టికి తీసుకురావాలన్నారు. కార్యక్రమంలో గృహనిర్మాణ శాఖ పీడీ నగేష్, డిఇ, ఎఇలు తదితరులు పాల్గొన్నారు.

ప్రయోజనం లేని మత్స్య యోజన

- సబ్సిడీ తక్కువ... యూనిట్ ధర ఎక్కువ
- పిఎంఎంఎస్‌వైపై విముఖత చూపుతున్న మత్స్యకారులు
- 2021లో మంజూరైన యూనిట్లు నేటికీ గ్రౌండింగ్ కాని వైనం

మత్స్యకారుల సంక్షేమం పేరుతో కేంద్ర ప్రభుత్వం ప్రారంభించిన ప్రధానమంత్రి మత్స్య సంపద యోజన (పిఎంఎంఎస్‌వై) పథకంపై మత్స్యకారులు విముఖత చూపుతున్నారు. నామమాత్రపు సబ్సిడీ, స్వల్ప సంఖ్యలో యూనిట్ల కేటాయింపుతో పథకానికి పెద్దగా స్పందన కనిపించడం లేదు. 2020-21లో పథకం ప్రారంభం సంవత్సరంలో కేటాయించిన యూనిట్లు నేటికీ గ్రౌండింగ్ కావడం లేదు. కొన్నిరకాల యూనిట్లకు దరఖాస్తులూ చేయడం లేదు. ప్రభుత్వ నిర్ణయించిన యూనిట్ విలువలు యజమానులకు తప్ప సాధారణ మత్స్యకారులకు పెద్దగా ఉపయోగం లేదన్న విమర్శలు వినిపిస్తున్నాయి.

ప్రజాశక్తి - శ్రీకాకుళం ప్రతినిధి



జిల్లాలో మోటారు బోట్లు, తెప్పలపై చేపల వేట సాగిస్తున్న మత్స్యకారులు సుమారు 15 వేల మంది ఉన్నారు. మత్స్యకారుల కోసం కేంద్ర ప్రభుత్వం 2020-21లో పిఎంఎంఎస్‌వై పథకాన్ని ప్రారంభించింది. ఈ పథకం కింద మత్స్యకారులకు సాగర మత్స్యకారులకు బోట్లు, వలలు, ఐస్ పెట్టెలు, చేపల విక్రయకేంద్రాలు తదితర రకాల యూనిట్లు కేటాయిస్తూ వస్తోంది. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సంయుక్తంగా అమలు చేస్తున్న పథకంలో జనరల్ కేటగిరీ పరిధిలోకి వచ్చే మత్స్యకారులకు 40 శాతం, మహిళలు, ఎస్‌సి, ఎస్‌టిలకు చెరో 60 శాతం సబ్సిడీని అందించాలని నిర్ణయించాయి. 40 శాతం సబ్సిడీలో కేంద్ర ప్రభుత్వ వాటా 24 శాతం, రాష్ట్ర ప్రభుత్వ వాటా 16 శాతంగా ఉంది. 60 శాతం సబ్సిడీలో కేంద్ర ప్రభుత్వం 36శాతం, రాష్ట్ర ప్రభుత్వం 24 శాతం అందిస్తున్నాయి.

పథకాలపై మత్స్యకారుల అనాసక్తి

యూనిట్ విలువను భారీగా పెంచడం, సబ్సిడీని భారీగా తగ్గించడంతో మత్స్యకారులెవరూ ముందుకు రావడం లేదు. ఉదాహరణకు గతంలో బోటు, వల యూనిట్ ఖరీదు రూ.రెండు లక్షలు ఉండగా, ప్రస్తుతం దాన్ని రూ.ఐదు లక్షలకు పెంచారు. 2016-17, 2017-18 కాలంలో 80 శాతం మేర సబ్సిడీని రాష్ట్ర ప్రభుత్వం అందించింది. అంటే గతంలో రూ.రెండు లక్షల యూనిట్‌కు రూ.40 వేలు చెల్లిస్తే బోటు, వల సొంతమయ్యేది. ప్రస్తుతం రూ.ఐదు లక్షల యూనిట్‌కు 40 శాతం సబ్సిడీ పోనూ రూ.మూడు లక్షలు చెల్లించాల్సి రావడంతో వారికి భారంగా మారింది. కొన్ని యూనిట్ల ఖరీదు రూ.18 లక్షల నుంచి రూ.50 లక్షల వరకు ఉన్నాయి. వీటికి అంతేసి మొత్తంలో డబ్బులు చెల్లించి తీసుకోవడం తమ వల్ల కాదని మత్స్యకారులు చెప్తున్నారు.

కొన్నిరకాల యూనిట్లకు డిమాండ్ కరువు

పిఎంఎంఎస్‌వై పథకం కింద కేంద్ర ప్రభుత్వం 19 రకాల యూనిట్లు మంజూరు చేస్తున్నా, కొన్నింటికి మత్స్యకారులు కనీసం దరఖాస్తు చేయడానికి ముందుకు రావడం లేదు. అందులో ఓపెన్ సి ఎస్టాబ్లిష్‌మెంట్ యూనిట్ ఒకటి ఉంది. 2020-21లో వంద యూనిట్లు, ఆ తర్వాత సంవత్సరంలో 59 యూనిట్లు మంజూరు చేసినా ఒక్కరూ ఆసక్తి చూపలేదు. రిజర్వాయర్‌లో చేపల వేటకు 2020-21లో పది యూనిట్లు, ఆ తర్వాత సంవత్సరంలో నాలుగు యూనిట్లు మంజూరు చేసినా తీసుకునేందుకు మత్స్యకారులెవరూ ఆసక్తి చూపలేదు. డీప్ సి ఫిషింగ్ వెస్సల్స్ యూనిట్లకు సంబంధించి 2021-22లో ఒక యూనిట్ మంజూరు చేసినా అది ఇప్పటికీ గ్రౌండింగ్ కాలేదు.

స్వచ్ఛతకు శ్రీకాకుళం నుంచే శ్రీకారం

కేంద్ర మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు

ప్రజాశక్తి - శ్రీకాకుళం అర్బన్



హెచ్‌బి కాలనీలో పార్కును శుభ్రం చేస్తున్న కేంద్రమంత్రి, కలెక్టర్

స్వచ్ఛ భారతదేశం ప్రతిఒక్కరి లక్ష్యం కావాలని కేంద్ర విమానయాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు అన్నారు. నగరంలోని మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయ ఆవరణలో స్వచ్ఛ భారత్ దివస్‌లో భాగంగా స్వచ్ఛతా హీ సేవ కార్యక్రమాన్ని కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్, ఎమ్మెల్యే గొండు శంకర్‌తో కలిసి మంగళవారం ప్రారంభించారు. ముందుగా మహాత్మా గాంధీ విగ్రహానికి పూలమాల వేసి నివాళ్లర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశమంతా పరిశుభ్రంగా ఉండాలనే ఉద్దేశంతో 14 రోజుల పాటు స్వచ్ఛతా కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు తెలిపారు. తడి చెత్త, పొడి చెత్తను ఇళ్ల లోనే వేరు చేయడం ద్వారా అపరిశుభ్రత సమస్యను చాలావరకు పరిష్కరించవచ్చని చెప్పారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడం ద్వారా వ్యాధులు సంక్రమించకుండా మనల్ని మనం కాపాడుకోవచ్చని సూచించారు. అప్పుడే స్వచ్ఛ శ్రీకాకుళం ఆశయసాధనతో పాటు స్వచ్ఛ ఆంధ్రప్రదేశ్, స్వచ్ఛ భారత్ లక్ష్యాలను సాధించవచ్చని హితవు పలికారు. శ్రీకాకుళాన్ని రాష్ట్రంలోనే స్వచ్ఛ నగరంగా తీర్చిదిద్దేందుకు అధికారులు, స్వచ్ఛంద సంస్థలతో ప్రజలు కూడా కృషి చేయాలని కోరారు.

కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ మాట్లాడుతూ ఈ ఏడాది స్వచ్ఛతా హీ సేవ కార్యక్రమం ఈనెల 14 నుంచి అక్టోబర్ ఒకటో తేదీ వరకు స్వభావ్ స్వచ్ఛతా - సంస్కార్ స్వచ్ఛత ఇతివృత్తంతో నిర్వహించుకుంటున్నట్లు తెలిపారు. సఫాయి మిత్రా సురక్ష శివిర్ పేరుతో సఫాయి మిత్ర, క్లాప్ మిత్ర, శానిటేషన్ వర్కర్లకు హెల్త్ చెకప్‌లు, సత్కారాలు ఉంటాయన్నారు. అనంతరం ప్రతిజ్ఞ చేయించారు. పారిశుధ్య కార్మికులకు రక్షణ దుస్తులు అందజేశారు. తర్వాత హెచ్‌బి కాలనీలో నిర్వహించిన కార్యక్రమంలో కేంద్ర మంత్రి స్వయంగా చీపురుపట్టి పార్కును శుభ్రం చేశారు. కార్యక్రమంలో మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ ప్రసాదరావు, జిల్లా వైద్యారోగ్యశాఖ అధికారి బి.మీనాక్షి, మున్సిపల్ కార్యాలయ అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



మాత్రలు తినిపిస్తున్న కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్, పక్కన ఎమ్మెల్యే శంకర్

నులిపురుగుల నిర్మూలనే లక్ష్యం

ప్రజాశక్తి - శ్రీకాకుళం అర్బన్

పిల్లలందరూ నులిపురుగుల నిర్మూలనకు తప్పనిసరిగా మాత్రలు వేసుకోవాలని కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ పిలుపునిచ్చారు. నగరంలోని పిఎస్ఎన్ఎం హైస్కూల్‌లో మంగళవారం నిర్వహించిన జాతీయ నులిపురుగుల నిర్మూలన దినోత్సవంలో ఎమ్మెల్యే గొండు శంకర్‌తో కలిసి విద్యార్థులకు ఆల్బెండజోల్ మాత్రలు వేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాతూ 2-19 ఏళ్ల లోపు విద్యార్థులందరూ ఒక ఆల్బెండజోల్ మాత్ర వేసుకోవాలని చెప్పారు. ఈ మాత్రల వల్ల ఏవిధమైన ఇబ్బందులు ఉండవని స్పష్టం చేశారు. ఏదైనా ఇబ్బందులు తలెత్తినా వైద్య సిబ్బంది అందుబాటులో ఉంటారని తెలిపారు. విద్యార్థులు ఎవరైనా పాఠశాలకు రాకపోతే వారికి మాత్రలు పంపిణీ చేయాలన్నారు. జిల్లాలో 4.70 లక్షల మంది పిల్లలు ఉన్నారని తెలిపారు. నులిపురుగులు సోకిన పిల్లలు, కిశోర బాలలు ప్రమాదకరమైన ఆరోగ్య సమస్యలను ఎదుర్కోకుండా ఈ మాత్రలు వేసుకోవాలన్నారు.

నులిపురుగుల వల్ల రక్తహీనత, పోషకాల లోపం, ఆకలి మందగించడం, కడుపునొప్పి, వికారం, వాంతులు, విరేచనాలు, బరువు తగ్గడం వంటివి ఉంటాయని చెప్పారు. రాబోయే రోజుల్లో ఎండలు అధికంగా ఉంటాయని, తరచూ మంచినీరు తాగాలన్నారు. కార్యక్రమంలో జిల్లా వైద్యారోగ్యశాఖ అధికారి మీనాక్షి, జిల్లా విద్యాశాఖాధికారి తిరుమల చైతన్య, ఎన్‌వైకె కోర్డినేటర్ డాక్టర్ వెంకట్, డిపిఎంఒజి వి.లక్ష్మి, జిల్లా మాస్ మీడియా అధికారి వెంకటేశ్వర్లు, ప్రోగ్రాం మేనేజర్ డి.అప్పలనాయుడు తదితరులు పాల్గొన్నారు.



వీడియో కాన్ఫరెన్స్‌లో మాట్లాడుతున్న కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్

చదువుతో పాటు క్రీడల్లో రాణించాలి

ఎస్‌పి కె.వి మహేశ్వర రెడ్డి

ప్రజాశక్తి - శ్రీకాకుళం




క్రీడాకారులతో ఎస్‌పి మహేశ్వర రెడ్డి

చదువుతో పాటు క్రీడల్లో రాణించాలని ఎస్‌పి కె.వి మహేశ్వర రెడ్డి అన్నారు. ఈనెల 13 నుంచి మూడు రోజులు అన్నవరంలో నిర్వహించిన రాష్ట్రస్థాయి బాల్ బ్యాడ్మింటన్ ఛాంపియన్‌షిప్ పోటీలో బాలుర విభాగంలో జిల్లా ద్వితీయ స్థానం, బాలికల విభాగంలో తృతీయ స్థానంలో నిలిచారు. క్రీడాకారులు జిల్లా పోలీస్ కార్యాలయంలో ఎస్‌పి మహేశ్వర్ రెడ్డి మంగళవారం మర్యాదపూర్వకంగా కలిశారు. వారిని ఎస్‌పి ప్రత్యేకంగా అభినందించారు. క్రీడల్లో మరింతగా రాణించాలని ప్రోత్సహించారు. ఉత్తమ ప్రతిభ కనబరిచి జాతీయస్థాయిలో జరిగే క్రీడల్లో రాణించి జిల్లాకు మరింత పేరు ప్రఖ్యాతలు తీసుకురావాలని ఆకాంక్షించారు. జాతీయస్థాయి బాల్ బ్యాడ్మింటన్ పోటీలకు ఎంపికైన బి.జ్యోత్స్న, ఎన్.ప్రవీణ్, జి.ఛాయాకిరణ్‌ను అభినందించారు. ఎస్‌పిని కలిసిన వారిలో జిల్లా బాల్ బ్యాడ్మింటన్ ఫిజికల్ డైరెక్టర్ మధు, బాల్ బ్యాడ్మింటన్ అసోసియేషన్ ప్రతినిధులు ఆనంద్ తదితరులున్నారు.

ఘనంగా విశ్వకర్మ జయంతి

ప్రజాశక్తి - శ్రీకాకుళం అర్బన్, పొందూరు



విశ్వకర్మ చిత్రపటానికి పూలమాల వేస్తున్న కలెక్టర్, ఎమ్మెల్యే

విశ్వకర్మ జయంతి వేడుకలను ప్రభుత్వ ఆదేశాల మేరకు అధికారికంగా నిర్వహించినట్లు కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ తెలిపారు. కలెక్టరేట్‌లో బిసి సంక్షేమశాఖ ఆధ్వర్యాన విశ్వకర్మ జయంతి వేడుకలను మంగళ వారం నిర్వ హించారు. విశ్వకర్మ చిత్రపటానికి ఎమ్మెల్యే గొండు శంకర్‌తో కలిసి కలెక్టర్ పూలమాలలు వేశారు. కార్యక్రమంలో జిల్లా బిసి సంక్షే మాధికారి ఇ.అనురాధ, సాంఘిక సంక్షేమ శాఖ ఉప సంచాలకులు విశ్వమోహన్ రెడ్డి, జిల్లా విశ్వబ్రాహ్మణ సంక్షేమ సంఘం అధ్యక్షులు ధనుంజయ ఆచారి, గణపతి, వీరాస్వామి తదితరులు పాల్గొన్నారు.

పొందూరు మండల కేంద్రంలోని కంచికామాక్షి ఆలయంలో విశ్వబ్రాహ్మణ సేవా సంఘం ఆధ్వర్యాన విశ్వకర్మ జయంతిని నిర్వహించారు. ముందుగా విశ్వకర్మ చిత్రపటానికి పూలమాల వేశారు. కార్యక్రమంలో సంఘం అధ్యక్ష, కార్యదర్శులు కె.రాజారావు, ఎ.వెంకటరావు, మాజీ సర్పంచ్ ఎ.విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

జిల్లాను ప్రథమ స్థానంలో నిలపాలి

కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్

ప్రజాశక్తి - శ్రీకాకుళం

అభివృద్ధికి అవకాశమున్న అన్ని రంగాల్లో జిల్లాను ప్రథమస్థానంలో నిలిపేందుకు అధికారులంతా చిత్తశుద్ధితో పనిచేయాలని కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ అన్నారు. కీలక శాఖల వంద రోజుల కార్యాచరణ నివేదికలపై శాఖల వారీ ఉన్నతాధికారులతో బుధవారం నుంచి సమీక్షలు నిర్వహించి దిశా నిర్దేశం చేయనున్నట్లు తెలిపారు. క్షేత్రస్థాయిలో వంద రోజుల పనుల ప్రగతి, లక్ష్యాలపై జాయింట్ కలెక్టర్ ఫర్మాన్ అహ్మద్‌తో కలిసి జిల్లా అధికారులు, మండల ప్రత్యేక అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ఆర్‌డిఒలు, తహశీల్దార్లు, ఎంపిడిఒలు, మున్సిపల్ కమిషనర్లు, మండల స్థాయి సిబ్బందితో మాట్లాడారు. జిల్లాలో ప్రగతిని వేగవంతం చేసేందుకు వంద రోజుల సమగ్రాభివృద్ధి ప్రణాళికను రూపొందించాలని ఇప్పటికే ఆదేశాలు ఇచ్చామన్నారు. ఆ నివేదికల ఆధారంగా పక్కా ప్రణాళికతో కార్యాచరణ చేపడతామని చెప్పారు. ఈనెలాఖరు లోగా ఫ్రీ హోల్డ్ భూముల రికార్డుల పరిశీలన కార్యక్రమం పూర్తి చేయాలని, పరిశీలన పూర్తయ్యాక లోటుపాట్లు ఏమైనా ఉంటే ప్రభుత్వ నిర్ణయం మేరకు తగిన చర్యలు తీసుకోవాల్సి ఉంటుందన్నారు.

ఉపాధి హామీ పనుల లేబర్ బడ్జెట్, ఇళ్ల నిర్మాణాల పురోగతి, ఈ-పంట నమోదు తదితర అంశాల్లో నిర్దేశించిన ప్రగతి లక్ష్యసాధనలో కొంతమంది మండల క్షేత్రస్థాయి అధికారులు తక్కువ ప్రగతి సాధిస్తున్నారని అసంతృప్తి వ్యక్తం చేశారు. కోర్టు కేసుల పరిష్కారానికి చర్యలు చేపట్టాలని, టైమ్ బాండ్ కేసులు, డైరెక్షన్స్, ధిక్కార, రిట్ పిటిషన్లపై సరైన కౌంటర్లు ఫైల్ చేయాలన్నారు. జిల్లాలోని పట్టణ, గ్రామీణ లేఅవుట్లలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ఆర్థిక సహాయంతో చేపడుతున్న గృహ నిర్మాణాలు, వాటి పురోగతిపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఇప్పటివరకు చేపట్టిన పనులకు చెల్లింపులు కూడా జరిగినట్లు, ఇకపై ప్రగతి సాధించకుంటే ఉపేక్షించబోమని హెచ్చరించారు. డంపింగ్ యార్డులో కాకుండా రోడ్డు మీద చెత్త కనిపిస్తే ఆ పంచాయతీ కార్యదర్శిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఓటర్ల జాబితా రూపొందించడంలో అలసత్వం పనికిరాదని, ఈనెల 20వ తేదీ లోపు ఇంటింటి సర్వే శతశాతం పూర్తి చేయాలన్నారు. అన్ని పాఠశాలల్లో ఫిర్యాదుల బాక్సులు ప్రత్యేకించి విద్యార్థినుల కోసం ఏర్పాటు చేయాలని ఆదేశించారు. స్వర్ణ గ్రామాల సాధనలో భాగంగా ఉపాధి హామీ కింద గ్రామాల అవసరాలకు అనుగుణంగా గుర్తించిన అభివృద్ధి పనులను మొదలుపెట్టేలా ప్రణాళికలు రూపొందించాలని ఆదేశించారు. పళ్లతోటల పెంపకం, భూగర్భ జలాల పెంపొందించడం, పర్యావరణ పరిరక్షణలో భాగంగా మొక్కల పెంపకం, పశు సంరక్షణలో భాగంగా షెడ్ల ఏర్పాటు, పశుగ్రాస పెంపకం వంటి పనులతో పాటు అభివృద్ధి పనుల్లో భాగంగా పలు భవనాల నిర్మాణం, సిసి రహదారులు, డ్రెయిన్లు, చెరువుల పూడికతీత వంటి అనేక కార్యక్రమాలను ఇప్పటికే గుర్తించామన్నారు. ఈ పనులు పూర్తయితే గ్రామాల్లో సుస్థిర అభివృద్ధి సాధ్యమవుతుందన్నారు. కాన్ఫరెన్స్‌లో జిల్లా రెవెన్యూ అధికారి అప్పారావు, జెడ్‌పి సిఇఒ ఆర్.వెంకట్రామన్, సిపిఒ ప్రసన్నలక్ష్మి, ఐసిడిఎస్ పీడీ బి.శాంతిశ్రీ, వ్యవసాయశాఖ జెడి కె.శ్రీధర్, డిఎంహెచ్ఒ బి.మీనాక్షి, పలు శాఖల అధికారులు, తహశీల్దార్లు, ఎంపిడిఒలు తదితరులు పాల్గొన్నారు.

జిల్లా సమగ్రాభివృద్ధిలో భాగం కావాలి

ప్రజాశక్తి - శ్రీకాకుళం



కోకాకోలా ప్రతినిధులతో మాట్లాడుతున్న కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు

జిల్లాలోని మత్స్యకార, మారుమూల గ్రామాల సమగ్రాభివృద్ధి, యువతకు అండగా నిలిచేందుకు కార్పొరేట్ సంస్థలు ముందుకు రావాలని కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు కోరారు. సామాజిక బాధ్యతగా సిఎస్ఆర్ నిధులు కేటాయించి, వాటిని సద్వినియోగం చేయాలని కోకాకోలా సంస్థ ప్రతినిధులకు సూచించారు. నగరంలోని కేంద్రమంత్రి కార్యాలయంలో కోకాకోలా సంస్థ సమాచార, ప్రజా సంబంధాల విభాగం ప్రధాన అధికారి హిమాన్షు ప్రియదర్శి, ఇతర ప్రతినిధులు రామ్మోహన్ నాయుడుతో మంగళవారం భేటీ అయ్యారు. ఈ సందర్భంగా జిల్లాలోని మత్స్యకార గ్రామాల్లో వీధిదీపాలు, ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు సురక్షితమైన తాగునీరందించే విధంగా ఆర్ఒ ప్లాంట్ల ఏర్పాటుపై కేంద్ర మంత్రి పలు సూచనలు చేశారు. యువతకు నైపుణ్య శిక్షణ అందించి ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లభించేలా కృషి చేయాలని కోరారు. జిల్లా నుంచి ఏటా వేలాది మంది యువకులు ఆర్మీ, నేవీ, ఎయిర్‌ఫోర్స్ ఉద్యోగ ఎంపికలకు సాధన చేస్తున్న నేపథ్యంలో.. షార్ట్ సర్వీస్ కమిషన్ ఉద్యోగాలకు శిక్షణ అందించాలని కోకాకోలా ప్రతినిధులను కోరారు. దీనివల్ల కేవలం కిందిస్థాయి ఉద్యోగులకు మాత్రమే కాకుండా ఆఫీసర్ కేడర్ ఉద్యోగాలు కూడా సిక్కోలు యువత సాధించగలరని ఆశాభావం వ్యక్తం చేశారు. క్రీడలకు నెలవైన శ్రీకాకుళం జిల్లాలో క్రీడాకారులను ప్రోత్సహించేలా మెగా టోర్నమెంట్ నిర్వహించాలని సూచించారు. క్రీడాకారులకు మరింత మెరుగైన శిక్షణ, సీనియర్ కోచ్‌లను అందించేందుకు సంస్థ తరఫున సహకారం అందించాలన్నారు. దీనిపై సానుకూలంగా స్పందించిన కోకాకోలా ప్రతినిధులు సమగ్ర ప్రణాళికతో ముందుకు వస్తామని వివరించారు.

'డిసిసి పదవికి అంబటి అనర్హుడు'

ప్రజాశక్తి - శ్రీకాకుళం అర్బన్

డిసిసి అధ్యక్ష పదవికి అంబటి కృష్ణ అనర్హుడని, ఆయన్ను వెంటనే తప్పించాలని జిల్లా కాంగ్రెస్ నాయకులు తీర్మానించారు. ఈమేరకు మంగళవారం ఒక ప్రకటన విడుదల చేశారు. రోజుకో మాట మారుస్తూ పార్టీలో సీనియర్లపై బురద జల్లే ప్రయత్నం అంబటి కృష్ణ మానుకోవాలని హితవు పలికారు. ఆయన మానసిక పరిస్థితి సరిగా లేదని తాము భావిస్తున్నట్లు తెలిపారు. జాతీయ, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులను ఇరుకున పెట్టేలా ఆయన వ్యవహారం ఉందని పేర్కొన్నారు. సార్వత్రిక ఎన్నికల్లో టిక్కెట్లు అమ్ముకున్నారంటూ మీడియా ముఖంగా చెప్పిన అంబటి తీరుపై అభ్యంతరం వ్యక్తం చేస్తున్నట్లు తెలిపారు. తామెవరూ ఎమ్మెల్యే టిక్కెట్ల కోసం ఎవరికీ ఒక్క రూపాయి ఇవ్వలేదని, కాంగ్రెస్ పార్టీకి టిక్కెట్లు అమ్ముకునే అవసరం కూడా లేదని పేర్కొన్నారు. బి.ఫారంపై సంతకం చేసి స్వయంగా ఆమె చేతుల మీదుగానే టిక్కెట్లు ఇచ్చిన పిసిసి అధ్యక్షులు షర్మిలపై పరోక్షంగా ఆయన విమర్శలకు దిగడం తగదన్నారు. సార్వత్రిక ఎన్నికల్లో శ్రీకాకుళం అసెంబ్లీ నియోజకవర్గ టిక్కెట్ పైడి నాగభూషణంకు వస్తే, చివరి నిమిషంలో అంబటి కృష్ణకు టిక్కెట్ వచ్చిందని గుర్తుచేశారు. టిక్కెట్ కోసం చేతులు తడపక తప్పలేదని స్వయంగా ఆయనే ప్రచారం చేశారని తెలిపారు. ఎఐసిసి సభ్యులు రాకేష్ రెడ్డి పర్యటనలో స్వయంగా పాల్గొన్న అంబటి, తనకు తెలియకుండానే రాకేష్ రెడ్డి జిల్లాలో పర్యటించారని చెప్పడం, ఇందిరావిజ్ఞాన్ భవన్‌లో షార్ట్ సర్క్యూట్ వల్ల అగ్ని ప్రమాదం సంభవిస్తే రెండు రోజుల తర్వాత కాంగ్రెస్ నాయకులు తగులబెట్టారని పోలీసులకు ఫిర్యాదు చేయడం, తర్వాత మీడియా సాక్షిగా క్షమాపణలు చెప్పడం ఆయన మానసిక స్థితికి అద్దం పడుతోందని పేర్కొన్నారు. ప్రకటన విడుదల చేసిన వారిలో డిసిసి మాజీ అధ్యక్షులు పేడాడ పరమేశ్వరరావు, సనపల అన్నాజీరావు, ఎం.చక్రవర్తి రెడ్డి, కె.వెంకటరావు, మంత్రి నర్సింహమూర్తి, కరిమజ్జి మల్లేశ్వరరావు ఉన్నారు.



ఎస్‌పిని కలిసిన విజిలెన్స్ ఎస్‌పి

ప్రజాశక్తి - శ్రీకాకుళం

విజిలెన్స్ ఎస్‌పిగా బాధ్యతలు చేపట్టిన బర్ల ప్రసాద్ ఎస్‌పి కె.వి మహేశ్వర రెడ్డిని జిల్లా పోలీసు కార్యాలయంలో మంగళవారం మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛాన్ని అందజేశారు. అనంతరం పలు ముఖ్యమైన అంశాలపై చర్చించారు.

మహారాజశ్రీ సీనియర్ సివిల్ జడ్జి కోర్ట్
టెక్కలి
HMOP: 53/2024

Between:-
రెయ్యి మధు@ మసేన్స్ ---పిటీషనర్
And:-
రెయ్యి చంద్రకళ ---రెస్పాండెంట్
To,
రెయ్యి చంద్రకళ, W/o రెయ్యి మధు @ మసేన్స్ C/o జనపాన వరహాలమ్మ, వయసు 34 సంవత్సరాలు, హిందూ, చిన్న మర్రిపాడు గ్రామం & పంచాయితీ, మర్రిపాడు పోస్ట్, సంతబొమ్మాళి మండలం, శ్రీకాకుళం జిల్లా.

పై నెంబరు HMOP.53/2024 లోగల పిటీషనర్, రెస్పాండెంట్ పై Divorce కోరకు 13(1)(1a)(1b) కేసు దాఖలు చేయగా సదరుHMOP.53/2024 కేసు **తే20-09-2024 దిన పై కోర్టులో వాయిదా అయి ఉన్నది.** ఆ దినమున సదరు రెస్పాండెంట్ పై కోర్టులో ఉదయం 10:30 గం॥లకు స్వయంగా గాని లేదా వకీల్ ద్వారా గాని హాజరై తమ ఆక్షేపణలు తెలియజేసుకొనవలయును. లేని ఎడల సదరు HMOP.53/2024 కేసును మీ పరోక్షమందు విమర్శించి తీర్మానించడమగును.

// కోర్టు వారి అనుమతితో //
పేడాడ బాబురావు
పిటిషనర్ తరపు న్యాయవాది,
టెక్కలి, శ్రీకాకుళం.

మహారాజశ్రీ సోంపేట సీనియర్ సివిల్ జడ్జి కోర్టులో
I.A. 1/2022 in O.S. NO. 42/2011
U/s-5 of the Limitation Act
I.A. 2/2022 in O.S. NO. 42/2011
U/o-34 Rule-5 (3) C.P.C

Between
సకలాభక్తుల గౌరి ......పిటిషనర్
And
బెందాళం రవికుమార్ (Died)
బెందాళం సంతోషం వగైరాలు ....రెస్పాండెంట్
TO
R2 బెందాళం సంతోషం, W/o క్రిష్ణమూర్తి, వయస్సు 65 సం॥లు, గృహకృత్యం, డోర్ నెం.1-24, కాళింగపుట్టుగ, తలతంపర గ్రామం, కంచిలి మండలం, శ్రీకాకుళం జిల్లా.
R3 బెందాళం గీత, W/o లేటు రవికుమార్, వయస్సు 48 సం॥లు, గృహకృత్యం, డోర్ నెం.1-24. కాళింగపుట్టుగ, తలతంపర గ్రామం, కంచిలి మండలం, శ్రీకాకుళం జిల్లా. ప్రస్తుతం రెల్లి వీధి, శ్రీకాకుళం.
R4 బెందాళం వంశీ. S/o లేటు రవికుమార్, వయస్సు 26 సం॥లు, డోర్ నెం. 1-24, కాళింగపుట్టుగ, తలతంపర గ్రామం, కంచిలి మండలం, శ్రీకాకుళం జిల్లా. ప్రస్తుతం రెల్లి వీధి, శ్రీకాకుళం.
R5 బెందాళం చైతన్య, S/o లేటు రవికుమార్, వయస్సు 23 సం॥లు, డోర్ నెం.1-24, కాళింగపుట్టుగ, తలతంపర గ్రామం, కంచిలి మండలం, శ్రీకాకుళం జిల్లా. ప్రస్తుతం రెల్లి వీధి, శ్రీకాకుళం.

శ్రీ కోర్టు వారు O.S. NO. 42/2011 నెంబరులో తే 07-01-2016 దీన జారీ చేసిన ప్రిలిమినరీ డిక్రీ ప్రకారం ఫైనల్ డిక్రీ చేయించకోరి పిటిషన్ దాఖలు చేయుటలో ఆలస్యం జరిగినందున. క్షమించకోరి పిటిషను మరియు ఫైనల్ డిక్రీ జారీ చేయించకోరి పిటిషను దాఖలు చేయగా బెందాళం రవికుమార్ రెస్పాండెంట్ చనిపోయినందున మిమ్మల్ని వారసులుగా చేర్పించడమైనది.

పై పిటిషన్లో మిమ్ములను నోటీసులు కోర్టు ద్వారాను పోస్టు ద్వారాను అనేక సార్లు పంపించగా మీరు బుద్ధిపూర్వకంగా తప్పించుకొని నోటీసులు పుచ్చుకోనందున కోర్టు వారు యీ పేపర్ మూలంగా నోటీసులు అమలు కాబడుటకు ఆర్డర్ జారీ చేసియున్నారు. సదరు పిటిషను **తే 25-09-2024 దీ**న వాయిదా అయిఉన్నది ఆ దినము **ఉదయం గం॥ 10-30 ని॥**లకు పై కోర్టు వారి ఎదుట మీరు స్వయంగా గానీ వకీలు గారి ద్వారా గానీ హాజరై మీకు గల ఆక్షేపణలు తెలియపరుచుకోవలెను లేని యెడల సదరు పిటిషనులు మీ పరోక్షమందు విచారించబడును.

కోర్టు వారు ఉత్తర్వుతో
వి.బాలక్రిష్ణ
ఎస్.నాగభూషణరావు
పిటిషనర్ తరుపు న్యాయవాదులు
సోంపేట

సంపూర్ణ పారిశుధ్యంతోనే ఆరోగ్యవంతమైన గ్రామాలు


లావేరు : ప్రతిజ్ఞ చేస్తున్న విద్యార్థులు


నరసన్నపేట : ర్యాలీలో పాల్గొన్న ఎమ్మెల్యే రమణమూర్తి


పలాస : ర్యాలీలో పాల్గొన్న మున్సిపల్ చైర్మన్ గిరిబాబు

ప్రజాశక్తి - లావేరు

గ్రామాలను పరిశుభ్రంగా ఉంచాలని, ప్రతిఒక్కరూ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని ఎమ్మెల్యే నడుకుదిటి ఈశ్వరరావు అన్నారు. లావేరు జెడ్‌పి పాఠశాల ఆవరణలో మంగళవారం స్వేచ్ఛతా హీ సేవా కార్యక్రమాన్ని ప్రాంభించారు. తొలుతగా ప్రధాని మోడీ జన్మదినం సందర్భంగా లావేరు పిహెచ్‌సిలో ఎమ్మెల్యే రోగులకు పళ్లు, రొట్టెలు పంపిణీ చేశారు. అనంతరం ఆస్పత్రి, జెడ్‌పి పాఠశాల ఆవరణలో మొక్కలను నాటారు. మహాత్మాగాంధీ విగ్రహాన్ని నీళ్లతో అభిషేకం చేసి పూలమాలలు వేసి నివాళ్లర్పించారు. విద్యార్థులతో స్వేచ్ఛతా హీ సేవ కార్యక్రమంపై ప్రతిజ్ఞ చేశారు. కార్యక్రమంలో టిడిపి మండల అధ్యక్షుడు ముప్పిడి సురేష్, ఎఎంసి మాజీ చైర్మన్ యినపకుర్తి తోటయ్యదొర, మాజీ ఎంపిపి మీసాల వెంకటరమణ, పి.మధుబాబు, బిజెపి నాయకులు ఇజ్జాడ శ్రీనివాసరావు, ఎంపిడిఒ కె.సురేష్‌కుమార్, తహశీల్దార్ వై.జోగారావు, ఇఒపిఆర్‌డి వి.విశ్వేశ్వరరావు, ఎపిఒ జి.లక్ష్మణరావు పాల్గొన్నారు.

నరసన్నపేట : స్వచ్ఛతా హీ సేవా కార్యక్రమంలో పట్టణంలో ర్యాలీ నిర్వహించి మానవహారం చేపట్టారు. అనంతరం గాంధీ విగ్రహానికి ఎమ్మెల్యే బగ్గు రమణమూర్తి పూలమాలలు నివాళ్లర్పించారు. కార్యక్రమంలో ఎంపిడిఒ మధుసూదనరావు, తహశీల్దార్ సత్యనారాయణ, కార్యదర్శి ద్రాక్షయని, ఉప సర్పంచ్ సాసుపల్లి కృష్ణబాబు పాల్గొన్నారు.

పలాస : పరిసరాలు శుభ్రత మన అందరి బాధ్యత అని మున్సిపల్ చైర్మన్ బల్ల గిరిబాబు అన్నారు. పలాస-కాశీబుగ్గలో మంగళవారం స్వచ్ఛత హీ సేవాలో భాగంగా స్థానిక జిడిపికి బొమ్మ నుంచి కాశీబుగ్గ వరకు ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర కార్యదర్శి వజ్జ బాబూరావు, గురిటి సూర్యనారాయణ, గాలి కృష్ణారావు, డొక్కరి శంకర్, బడ్డ నాగరాజు, సప్ప నవీన్, మల్లా శ్రీను, డిఇ కనకరాజు, అంబటి కృష్ణమూర్తి పాల్గొన్నారు. అలాగే మండలంలోని రెంటికోటలో నిర్వహించిన కార్యక్రమంలో ఎంపిడిఒ రమేష్‌నాయుడు, గ్రీన్ ఆర్మీ అధ్యక్షులు బోనెల గోపాల్, సర్పంచ్ శాసనపురి తిరుమలరావు, మండల పంచాయతీ విస్తీర్ణాధికారి మెట్ట వైకుంఠరావు, కార్యదర్శి సద్గుణబాబు తదితరులు పాల్గొన్నారు.

టెక్కలి : మండలంలోని బొప్పాయిపురం సర్పంచ్ గుజ్జు మోహన్‌రెడ్డి ఆధ్వర్యాన ప్రాథమిక పాఠశాల విద్యార్థులతో స్వచ్ఛతా హీ సేవాలో భాగంగా ర్యాలీ, మానవహారం నిర్వహించారు. కార్యక్రమంలో ఐసిడిఎస్ పిఒ శోభారాణి, కార్యదర్శి వర్ధన్, అక్కవరం సర్పంచ్ పొట్నూరు భూలక్ష్మి, ప్రతినిధి అప్పలన్నాయుడు, భగవాన్‌పురంలో టిడిపి మహిళా అధ్యక్షులు మెండ దమయంతి ఆధ్వర్యాన ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో సర్పంచ్ పొన్నాడ సుకన్య, కార్యదర్శి సురేష్ పాల్గొన్నారు.

కొత్తూరు : స్వచ్ఛతా హీ సేవాలో భాగంగా నాలుగు రోడ్ల కూడలిలో పరిసరాల పరిశుభ్రతపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఎంపిపి నవర సావిత్రి, వైస్ ఎంపిపి లోతుగెడ్డ తులసీవరప్రసాదరావు, ఎంపిడిఒ పావని, సర్పంచ్ పడాల కృష్ణవేణి, అగతముడి అరుణ్‌కుమార్, మాతల గాంధీ పాల్గొన్నారు.

మెళియాపుట్టి : స్వచ్ఛతా హీ సేవాలో భాగంగా వ్యవసాయ శాఖ ఎఒ లింగాల మధుబాబు ఆధ్వర్యాన మెళియాపుట్టిలో ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో ఎంపిడిఒ పడాల చంద్రకుమారి, ఎంఇఒలు ఎస్.దేవేంద్రరావు, ఎం.పద్మనాభ రావు, ఎఇ దానకర్తుడు, మండల పరిషత్ ఎఒ తిరుపతి పట్నాయక్, టిడిపి మండల మాజీ అధ్యక్షులు అనపాన రాజశేఖర్‌రెడ్డి పాల్గొన్నారు.

కంచిలి : స్వచ్ఛతా హీ సేవాలో భాగంగా కంచిలిలో అధికారులు, ఆశా కార్యకర్తలు విద్యార్థులు మెయిన్ రోడ్డు మీదుగా రైల్వే స్టేషన్ కూడలి వరకు ర్యాలీ నిర్వహించి మానవహారం చేపట్టారు. కార్యక్రమంలో ఎంపిపి దేవదాస్ రెడ్డి, ఎంపిడిఒ నీరజ, తహశీల్దార్ విజయలక్ష్మి, ఎంఇఒ శివరాంప్రసాద్, లద్దు కేశవపాత్రో, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఆమదాలవలస : స్వచ్ఛతా హీ సేవాలో భాగంగా కొర్లకోటలో ఇఒపిఆర్‌డి దుంపల గోవిందరావు ఆధ్వర్యాన హైస్కూల్ విద్యార్థులు ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో సర్పంచ్ ప్రతినిధి ననపల అప్పలనాయుడు, ఎంపిటిసి అన్నెపు భాస్కరరావు, ఎంపిడిఒ పైడి కూర్మారావు పాల్గొన్నారు.

నందిగాం : స్వచ్ఛతా హీ సేవా కార్యక్రమంలో భాగంగా నందిగాం పాఠశాల ఆవరణలో ఎంపిపి ఎన్.శ్రీరామ్మూర్తి మొక్కలు నాటి విద్యార్థులతో ప్రతిజ్ఞ చేశారు. కార్యక్రమంలో ఎంపిడిఒ టి.రాజారావు, సర్పంచ్ ప్రతినిధి జె.జయరాం, టిడిపి నాయకులు మదన గౌడ్, ఆనందరావు, పి.బాలకృష్ణ, మల్లేశ్వరి, పి.సుమతి, మండల రిసోర్స్ కో-ఆర్డినేటర్ ఎ.రాంబాబు పాల్గొన్నారు.

టెక్కలి రూరల్ : స్వచ్ఛతా హీ సేవాలో భాగంగా అధికారులు పంచాయతీ నుంచి ఇందిరాగాంధీ కూడలి వద్ద ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో ఇన్‌ఛార్జి ఆర్‌డిఒ సుదర్శన్‌దొర, డిఎల్‌పిఒ రమణ, ఎంపిడిఒ సిహెచ్.లక్ష్మీబాయి, సర్పంచ్ గొండెలి సుజాత, టిడిపి మండల పార్టీ అధ్యక్షులు బగాది శేషగిరి, టౌన్ పార్టీ అధ్యక్షులు కోల లవకుమార్, దల్లి ప్రసాద్‌రెడ్డి పాల్గొన్నారు.

కోటబొమ్మాళి: స్వచ్ఛతా హీ సేవాలో భాగంగా మండలంలోని దంత ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు ర్యాలీ, మానవహారం నిర్వహించారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు గొండు నారాయణరావు సచివాలయ సిబ్బంది నరేష్, చంద్రశేఖర్, నూర్ మహ్మద్, నీలవేణి, టిడిపి మండల అధ్యక్షులు గొర్లె శోభారాణి పాల్గొన్నారు.

ఇచ్ఛాపురం : స్వచ్ఛతా హీ సేవా కార్యక్రమంలో స్థానిక సురంగి రాజా మైదానంలో నిర్వహించారు. ఇందులో భాగంగా సిబ్బంది ప్రతిజ్ఞ చేశారు. కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్ పర్సన్ పిలక రాజలక్ష్మి, కమిషనర్ రమేష్, 9వ వార్డు కౌన్సిలర్ బచ్చు జగన్, శానిటరీ ఇన్‌స్పెక్టర్ ఉపేంద్ర, సిబ్బంది పాల్గొన్నారు.

ఆమదాలవలస : స్వచ్ఛతా హీ సేవా కార్యక్రమంలో భాగంగా మండలంలోని రామచంద్రపురం ఎంపిపియు పాఠశాల విద్యార్థులు ర్యాలీ నిర్వహించి మానవహారం చేపట్టారు. కార్యక్రమంలో కార్యదర్శి రమణమ్మ, సచివాలయ హెల్త్ వెల్ఫేర్ సెక్రెటరీ గౌరీప్రసాద్, సిహెచ్‌ఒ గాయత్రి, గలాల ఈశ్వరరావు, గణపతిరావు, తొండ్రాపు శ్రీనివాసరావు పాల్గొన్నారు.

సోంపేట : స్వచ్ఛతా హీ సేవాలో భాగంగా అధికారులు విద్యార్థులతో మెయిన్ రోడ్డు మీదుగా ర్యాలీ చేపట్టి గాంధీ మండపం కూడలి వద్ద మానవహారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఒ వెంకటరమణ, ఇఒ శాంతకుమారి, సచివాలయ, వెలుగు సిబ్బంది పాల్గొన్నారు.

మందస : స్వచ్ఛతా హీ సేవాలో భాగంగా మెయిన్ రోడ్డులో ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో మండల ప్రత్యేకాధికారి బి.రమణమూర్తి, ఎంపిడిఒ తిరుమలరావు, ఇఒపిఆర్‌డి డి.రఘుపతిరావు, ఎఒ రిశ్వేశ్వరరావు మేజర్ పంచాయతీ ఇఒ బి.నవీన్‌కుమార్, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.


పొందూరు : ర్యాలీ నిర్వహిస్తున్న అధికారులు


సోంపేట : ర్యాలీ నిర్వహిస్తున్న విద్యార్థులు

పొందూరు: గ్రామాల్లో సంపూర్ణమైన పారిశుధ్యం నిర్వాహన ద్వారానే వ్యాధులు దూరమై ఆరోగ్యవంతమైన జీవనం సాధ్యమవుతందని ఎంపిపి కిల్లి ఉషారాణి, ఎంపిడిఒ పాన హరిహరరావులు అన్నారు. స్వచ్ఛతా హీ సేవాలో భాగంగా పట్టణంలోని వీధుల్లో ర్యాలీ నిర్వహించి బస్టాండ్ వద్ద మానవహారం చేపట్టారు. కార్యక్రమంలో ఇఒ మోహన్‌బాబు, ఎంపిటిసి అనకాపల్లి వాణి, ఎంపిటిసి-4 ప్రతినిధి బాడాన శేషగిరి, ఎంఇఒ పి.వి.రామరాజు పాల్గొన్నారు.

రైతులను ఆదుకోవాలి


వినతిపత్రం అందజేస్తున్న నాయకులు

రణస్థలం: రైతులకు యూరియా కొరత లేకుండా తగు చర్యలు తీసుకోవాలని, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఇచ్చిన హామీ మేరకు అన్నదాత పెట్టుబడి సాయం రూ.20 వేలు వెంటనే రైతుల ఖాతాలలో జమ చేయాలని ఎపి కౌలు రైతుల సంఘం జిల్లా అధ్యక్షులు వెలమల రమణ ప్రభుత్వానికి డిమాండ్ చేశారు. ఈ మేరకు తహశీల్దార్ ప్రసాదరావును మంగళవారం కలిసి వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రస్తుతం పంటలకు అవసరమైన యూరియా రైతులకు కొందామంటే దొరకడం లేదని అన్నారు. వేరే ఎరువులు, పురుగు మందులు కొంటేనే యూరియా ఇస్తామని వాటిని అంటగడుతున్నారని అన్నారు. అధిక ధరకు యూరియా అమ్ముతున్నారని తెలిపారు. పంట పెట్టుబడులకు రైతు భరోసా సాయం కోసం రైతులు ఎదురు చూస్తున్నారని అన్నారు. సన్నాచిన్నకారు రైతులు ప్రత్యేకించి కౌలు రైతులు ఎదుర్కొనే సమస్యలు పరిష్కరించాలన్నారు. పంటలకు కనీస మద్దతు ధర రైతులుకు అందేటట్లు చర్యలు తీసుకోవాలన్నారు. కరువు, వరదలు కారణంగా నష్టపోయిన పంటలకు బీమా చెల్లించాలని డిమాండ్ చేశారు. తోటపల్లి కాలువ పూడికలు తీసి తోటపల్లి నీరు వచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని రైతాంగాన్ని ఆదుకోవాలని డిమాండ్ చేశారు. రైతాంగానికి రూ. 2 లక్షలు వరకు రుణమాఫీ చేయాలన్నారు. యజమాని సంతకంతో సంబంధం లేకుండా కౌలు రైతులకు గుర్తింపు కార్డులు ఇవ్వాలన్నారు. జిల్లాలో కొబ్బరి బోర్డు ఎర్పాటు చేయాలన్నారు. కార్యక్రమంలో ఐ.రమణ, ఎస్.శ్రీరామ్, గొర్లె రమణ పాల్గొన్నారు.

ప్రభుత్వ ఐటిఐ ఏర్పాటు చేయాలని వినతి


వినతిపత్రం అందజేస్తున్న టిడిపి నాయకులు

ఇచ్ఛాపురం : ఇచ్ఛాపురం నియోజకవర్గ కేంద్రంలో ప్రభుత్వ ఐటిఐ ఏర్పాటు చేయాలని పట్టణ టిడిపి ప్రధాన కార్యదర్శి నందిక జాని, కౌన్సిలర్ కాళ్ల దిలీప్ కుమార్ కోరారు. ఈ మేరకు కేంద్ర పౌర విమానయశాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడును జిల్లా కేంద్రంలో మంగళవారం కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఇచ్ఛాపురం చుట్టు పక్కల గ్రామాల నుంచి ఐటిఐ కోసం పక్క రాష్ట్రం ఒడిశా వెళ్లి చదువుతుకుంటున్నారని వివరించారు. ఐటిఐ పుర్తి చేసిన తరువాత ఉద్యోగం కోసం దుబాయ్, ఇతర దేశాల్లో జీవనోపాధి సాగిస్తున్నారని తెలిపారు. ఇచ్ఛాపురంలో ప్రభుత్వ ఐటిఐని స్థాపించి విద్యార్థులకు విద్య, ఉద్యోగావకాశాలు కల్పించాలని కోరారు. ముందుగా ఆసియా ఫసిఫిక్ మినిస్టీరియల్ కాన్ఫరెన్స్ చైర్మన్‌గా ఎన్నికైన సందర్భంగా అభినందనలు తెలిపారు. కార్యక్రమంలో సత్యసాయి విద్యా సంస్థల ప్రతినిధి భానితేజా, పి.అప్పలనాయుడు పాల్గొన్నారు.

పంచాయతీ అభివృద్ధికి కృషి

ప్రజాశక్తి - ఆమదాలవలస

దేశానికి పట్టుకొమ్మలుగా ఉండే గ్రామాల అభివృద్ధికి అధికార యంత్రాంగం తోడ్పాటు అందించాలని తొగారం సర్పంచ్ తమ్మినేని వాణిశ్రీ అన్నారు. గ్రామ సచివాలయం వద్ద నిర్వహించిన మంగళవారం నిర్వహించిన గ్రామసభలో ఆమె పాల్గొని మాట్లాడారు. స్థానిక సుపరిపాలన ద్వారా గ్రామాభివృద్ధి సాధ్యమన్నారు. ఈ సందర్భంగా పలు తరగతులకు చెందిన ప్రజల సమస్యలపై అధికారులకు వినతిపత్రాలు అందజేశారు. వాటిని పరిష్కరించే దిశగా అధికారులు చొరవ చూపాలని సర్పంచ్ సూచించారు. కార్యక్రమంలో ఉప సర్పంచ్ పేడాడ వరలక్ష్మి, వార్డు మెంబర్లు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.


మాట్లాడుతున్న సర్పంచ్ వాణిశ్రీ

చంద్రబాబు పేదల వ్యతిరేకి



పాపతట్నం : టిడిపి కూటమి ప్రభుత్వం ప్రభుత్వ స్కూళ్లల్లో సిబిఎస్ రద్దు చేసి మరోసారి పేదల వ్యతిరేకని నిరూపించుకున్నారని మాజీ ఎమ్మెల్యే రెడ్డి శాంతి అన్నారు. ఈ మేరకు మంగళవారం విలేకరుల తో మాట్లాడారు. విద్యాశాఖ మంత్రిగా నారా లోకేష్ తిరోగమన నిర్ణయాలతో ప్రభుత్వ స్కూళ్లను మళ్లీ మొదటికే తీసుకెళు న్నారని దుయ్యబట్టారు. పేదవారి కుటుంబాలు ఆర్థికంగా బలోపేతమవుతాయన్న ఉద్దేశంతో మాజీ సిఎం జగన్ ప్రభుత్వం విద్యారంగానికి అధిక ప్రాధాన్యత ఇచ్చారని అన్నారు. డిజిటల్ విద్యను అందుబాటులోకి తెచ్చి బైలంగ్విన్ విధానంలో పాఠ్యపుస్తకాలు ముద్రించారని తెలిపారు. కార్పొరేట్ స్కూళ్లలో చదువుతున్న విద్యార్థులకు బోధించే సిబిఎస్‌ను సర్కారు బడుల్లో బోధించేందుకు జగన్ చర్యలు చేపట్టారని అన్నారు.

వరద బాధితులకు ఆర్థికసాయం

శ్రీకాకుళం : విజయవాడ వరద బాధితుల సహాయార్థం శ్రీకాకుళం పిఎంపి అసోసియేషన్ ఆధ్వర్యాన సేకరించిన రూ.65 వేలు మంగళవారం రాష్ట్ర ప్రధాన కార్యదర్శికి పంపించారు. విజయవాడ వరద బాధితులకు నిత్యవసర సరుకులు అందజేందుకు రాష్ట్రశాఖ తీర్మానించింది. కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు శిమ్మన్న, కార్యదర్శి నక్క లక్ష్మీనారాయణ, ట్రెజరర్ కనుగుల జనార్ధనరావు, సహాయ కార్యదర్శి చిన్నాల రాము, ఇసి మెంబర్లు జి.గిరిబాబు, కె.రాజారావు, అసోసియేషన్ సభ్యులు ఎం.అప్పలరాజు, ఎం.లవుడు, వడ్డి మన్మథరావు, డోల వాసు, అలిగి రామారావు, బెహరా రమణమూర్తి, సేనాపతి కృష్ణారావు, ఐ.మోహనరావు, నాగేశ్వరరావు, చిన్నారావు, చేబోలు ఆనంద, సాధు రమణమూర్తి పాల్గొన్నారు.


చెక్కును అందజేస్తున్న అందజేస్తున్న సభ్యులు

వెలుగుచూసిన 'ఉపాధి' అవినీతి

సర్పంచ్, ఎంపిటిసి సభ్యునిపై కూలీల ఆరోపణ


పేర్లను చదివి వినిపిస్తున్న అధికారులు

ప్రజాశక్తి - ఆమదాలవలస

మండలంలోని నెల్లిపర్తి ఫీల్డ్ అసిస్టెంట్ మానుకొండ మురళి అవినీతి లీలలు వెలుగు చూశాయి. గ్రామంలో ఎస్ఆర్‌పి పున్నమినాయుడు, డిఆర్‌పి ఎం.అప్పారావుల ఆధ్వర్యాన ఉపాధి హామీ సామాజిక గ్రామసభ మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా కూలీల సమక్షంలో ఎన్ఆర్‌జిఎస్ అధికారులు నివేదికను చదివారు. ఈ సమయంలో మస్టర్లు వేసి ఫీల్డ్ అసిస్టెంట్, ఎంపిటిసి, సర్పంచ్ ఒకే కుటుంబానికి చెందిన వారు కావడంతో నిధులు స్వాహ్ చేశారని కూలీలు సభ దృష్టికి తీసుకొచ్చారు. ఎన్నడూ పనికిరాని వైసిపి సర్పంచ్ మానుకొండ రాజేశ్వరి, ఎంపిటిసి మానుకొండ ధనలక్ష్మి పేర్లపై మస్టర్లు వేసి రూ.లక్షల నిధులను కాజేశారని ఆందోళన వ్యక్తం చేశారు. గ్రామంలో చనిపోయిన వారి పేర్లపైనా మస్టర్లు వేసి నిధులు స్వాహ్ చేసినట్లు అధికారులు గుర్తించారు. గ్రామంలో 380 జాబు కార్డులు ఉండగా, అందులో 90 జాబ్ కార్డులు గ్రామంలో లేని వారి పేర్లపై మస్టర్లు వేసి డబ్బులు స్వాహ్ చేశారని అన్నారు. నివేదికను చదువుతుండగా ఫీల్డ్ అసిస్టెంట్‌ను గ్రామసభకు తీసుకురావాలని డిమాండ్ చేశారు. ఉన్నతాధికారుల పర్యవేక్షణ లేకపోవడంతో వైసిపి చెందిన ఎంపిటిసి, సర్పంచ్‌లు, ఫీల్డ్ అసిస్టెంట్ పనుల్లో అవినీతి అక్రమాలకు పాల్పడి ప్రభుత్వ సొమ్మును గోల్‌మాల్ చేశారని, వారిపై ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. సుంకరి కృష్ణారావు 2018లో మృతి చెందారని, అతని పేరున పనిచేస్తున్నట్లు మాస్టర్లు వేసి ఇప్పటి వరకు వరకు నిధులను స్వాహ్ చేసినట్లు గుర్తించారు. పొందర చెరువులో ఎవరూ పనిచేయలేదని, గజ్జిలి గడ్డలో కొంతమంది పనికి రాని వారి పేర్లు కూడా నమోదు చేసినట్లు గుర్తించారు. శెట్టి వెంకట్రావు కొత్తబట్టి పనికి వెళ్లినట్లు నమోదు చేసి మస్టర్లు వేసి నిధులు స్వాహ్ చేసినట్లు గుర్తించారు. కంచు సీతారాం ప్రభ తదితరులు గొల్లపేట గ్రామంలోని మెండదాల చెరువు పనికి వెళ్లకుండానే మస్టర్లు వేసి నిధులు స్వాహ్ చేసినట్లు గుర్తించారు. మస్టర్లు రిజిస్టర్లల్లో కొట్టివేతలు దిద్దుబాటులతో లోపభూయిష్టంగా ఉన్నట్లు గుర్తించినట్లు ఉపాధి అధికారులు తెలిపారు. గ్రామంలో ఎటువంటి గొడవలు జరగకుండా పోలీసు బందోబస్తు నిర్వహించారు. కార్యక్రమంలో ఇసి గట్టి రాము, టెక్నికల్ అసిస్టెంట్ ఎం.కృష్ణవేణి, శెట్టి పద్మావతి, నరసింగరావు, దేశిలంక రమణ, శ్రీధర్ పాల్గొన్నారు.

ఒత్తిడిని జయించేందుకే...


శ్రీకాకుళం అర్బన్ : విజేతలకు బహుమతులను అందజేస్తున్న వాగ్దేవి

ప్రజాశక్తి - శ్రీకాకుళం అర్బన్

యుటిఎఫ్ స్వర్ణోత్సవాల్లో భాగంగా నగరంలోని ప్రభుత్వం మహిళా ఉన్నత పాఠశాలలో మహిళా ఉపాధ్యాయులకు నిర్వహించి న వివిధ క్రీడా పోటీల్లో గెలుపొందిన విజేతలకు యుటిఎఫ్ పూర్వ రాష్ట్ర కార్యదర్శి ఎం.వాగ్దేవి మంగళవారం బహుతులను అందజేశారు. చెస్ విభాగంలో ప్రథమ స్థానాన్ని సౌజన్య, ద్వితీయ స్థానాన్ని చంద్రకళ, షటిల్ బ్యాడ్మింటన్ పోటీల్లో ప్రథమ స్థానాన్ని కె.శైలజ, ద్వితీయ స్థానంలో భారతి ,టి.సౌజన్య, క్యారమ్స్ పోటీల్లో ప్రథమ స్థానం బి.సుజాత, ద్వితీయ స్థానం కె.చంద్రకళ మ్యూజికల్ చైర్స్ విభాగంలో ప్రథమ స్థానం త్రివేణి, ద్వితీయ స్థానం బి.సుజాత, ముగ్గులు పోటీల్లో ప్రథమ స్థానం పి.దీప, ద్వితీయ స్థానం లక్ష్మి, షాట్‌పుట్ సీనియర్స్ విభాగంలో ప్రథమ స్థానం కె.పద్మావతి, ద్వితీయ స్థానం స్వర్ణలత, షార్ట్‌పుట్ జూనియర్స్ విభాగంలో ప్రథమ స్థానం డి.ఇందిర, ద్వితీయ స్థానం డి.శిరీషదేవి, మోస్ట్ యాక్టివ్ వుమెన్‌గా సుబ్బలక్ష్మి ఎంపికయ్యారు. ఈ పోటీలను ఫిజికల్ డైరెక్టర్లు అరుణ, స్వాతి, యశోద సహకారాన్ని అందించారు. కార్యక్రమంలో యుటిఎఫ్ జిల్లా సహాధ్యక్షులు బి.ధనలక్ష్మి, పూర్వ జిల్లా కార్యదర్శి వసుంధర, జిల్లా కమిటీ సభ్యులు పి.రమణికుమారి, గొంటి గిరిధర్ పాల్గొన్నారు.

టెక్కలి: నిత్యం విద్యార్థులకు పాఠ్యాంశాలు బోధిస్తూ... తరగతి గదికే పరిమితమైన ఉపాధ్యాయులకు ఒత్తిడిని నిరోధిస్తూ... మానసిక ఆనందాన్ని కలిగించే నిమిత్తమే యుటిఎఫ్ ఆధ్వర్యాన క్రీడా పోటీలు నిర్వహిస్తున్నామని జిల్లా సహాధ్యక్షులు కురమాన దాలయ్య అన్నారు. టెక్కలి, నందిగాం మండలాల పరిదిలోని ఉపాధ్యాయులకు క్రీడా పోటీలను స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఆవరణలో మంగళవారం నిర్వహించారు. రెండు రోజుల పాటు నిర్వహించనున్న క్రీడల ప్రాముఖ్యతని వివరించారు. మొదటి రోజు క్రికెట్, క్యారమ్స్, టెన్నికాయిట్, షటిల్ బ్యాడ్మింటన్ వంటి క్రీడలు నిర్వహించి విజేతలకు బహుమతులను అందజేశారు. కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి బాలక శంకరరావు, ఇజల్లా అధ్యక్షులు లండ బాబూరావు, స్థానిక వైద్యులు లక్ష్మణరావు, ఎంఇఒలు దల్లి తులసిరావురెడ్డి, దాసుపురం చిన్నారావు, వ్యాయామ ఉపాధ్యాయులు బాడాన నారాయణరావు, కుప్పిలి ప్రకాష్, లక్ష్మణరాజా, కె.కె.రామిరెడ్డి, ఎస్.లక్ష్మణరావు, వై.వి.రమణ, కాపల రఘునాథరావు పాల్గొన్నారు.


టెక్కలి : బహుమతులను అందజేస్తున్న దాలయ్య

కార్మికుని కుటుంబానికి ఆర్థికసాయం


ఆర్థికసాయం అందజేస్తున్న కార్మికులు

ప్రజాశక్తి - ఎచ్చెర్ల

కార్మికులు పోరాటాల్లోనే కాదు తోటి కార్మిక కుటుంబాన్ని ఆదుకోవడానికి ముందుకు వచ్చిన శ్యాం పిస్టన్స్ ప్లాంట్-3 కార్మికులకు అభినందనలు సిఐటియు జిల్లా కార్యదర్శి ఎ.వి.రమణ అన్నారు. మండలంలోని అరినామ అక్కివలస వద్ద గల శాంపిస్టన్స్ ప్లాంట్ -3 పరిశ్రమలో పనిచేసిన మురపాక నాగరాజు అనారోగ్యంతో ఇటీవల మృతి చెందారు. సిఐటియు పిలుపు మేరకు శ్యాంపిస్టన్స్ ప్లాంట్-3 స్టాఫ్, వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యాన తోటి కార్మికులు ఒక రోజు వేతనం కింద రూ.1,49,215 వసూలు చేశారు. ఈ మొత్తాన్ని నాగరాజు తల్లిదండ్రులు చిలకమ్మ, శ్రీరాములుకు మంగళవారం కంపెనీ వద్ద అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కార్మికులు తమ హక్కుల కోసం పోరాటాలు చేయడం కాక, సాటి కార్మికులకు, వారి కుటుంబాలను ఆర్థికసాయం అందజేయడం అభినందనీయమన్నారు. కార్యక్రమంలో యూనియన్ నాయకులు మెండ శ్రీను, పి.శ్రీనుబాబు, ఎల్.నాగరాజు, జల్లు సరేష్, ఎం.అశోక్, గొర్ల నాగభూషణరావు, కల్లూరి సంతోష్‌కుమార్, పెదనాయని శ్రీనివాసరావు, టి.మల్లేష్, పి.సంతోష్, ఎన్.శ్రీనివాసరావు, సునీల్, ఎం.శ్రీను పాల్గొన్నారు.

బాధ్యులపై చర్యలు తీసుకోవాలి

ప్రజాశక్తి - పలాస

మండలంలోని కిష్టుపురం ఆశా వర్కర్ కృష్ణవేణిపై టిడిపి కార్యకర్త భౌతికంగా దాడి చేసి వేధింపులకు గురిచేయడం సరికాదని సిఐటియు నాయకులు ఎన్.గణపతి, ఆశా వర్కర్స్ యూనియన్ నాయకులు ఎం.లావణ్య, ఐ.యజ్ఞ, ఎస్.శ్రీలత అన్నారు. సోమవారం రాత్రి గ్రామంలో కృష్ణవేపై దాడి చేయడంతో పలాస ప్రభుత్వాస్పత్రిలో చికిత్స పొందుతుంది. విషయం తెలుసుకున్న నాయకులు మంగళవారం ఆస్పత్రికి వెళ్లి పరామర్శించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ టిడిపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుంచి స్కీమ్ స్కీమ్ వర్కర్లపై రాజకీయ వేధింపులు ప్రారంభమయ్యాయని అన్నారు. దీనిపై ఎమ్మెల్యే గౌతు శిరీష దృష్టికి తీసుకెళ్లినా సరైన రీతిలో స్పందించలేదన్నారు. గ్రామస్థాయిలో ఆశావర్కర్ ప్రాథమిక వైద్యమే చేయగలరని, మెరుగైన వైద్యం చేయలేదని దాడి చేయడం దుర్మార్గమని పేర్కొన్నారు. ఆశా కార్యకర్తకు న్యాయం చేయాలని, లేకుంటే ఆందోళనలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు. పరామర్శించిన వారిలో సబితాపాత్రో, హేమలత, బి.సిమ్మమ్మ పాల్గొన్నారు.


పరామర్శిస్తున్న నాయకులు


భోజనం వడ్డిస్తున్న శ్రీనివాసరావు

పలుచోట్ల అన్నదానం

ప్రజాశక్తి - ఎచ్చెర్ల

మండలంలోని ఎచ్చెర్ల, తోటపాలెం గ్రామాల్లో వినాయ నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా మంగళవారం నిర్వహించిన అన్నదాన కార్యక్రమంలో ఎస్-ఎస్ఆర్ ఛారిటబుల్ ట్రస్టు అధినేత డాక్టర్ సూర శ్రీనివాసరావు పాల్గొన్నారు. ప్రతిఒక్కరూ సేవా దృక్పథాన్ని అలవర్చుకోవాలన్నారు. పరిసర గ్రామాలకు చెందిన యాత్రికులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

రణస్థలం మండల కేంద్రానికి చెందిన సీనియర్ సివిల్ ఇంజినీర్ దాసరి చంద్రమౌళి అనకాపల్లిలో ఉద్యోగం చేస్తున్నారు. మంగళవారం తన పుట్టినరోజు సందర్భంగా మండల కేంద్రంలో పేదలకు అన్నదానం చేశారు. ఈ సందర్భంగా చంద్రమౌళి తండ్రి దాసరి బలరాం మాట్లాడుతూ తన పిల్లల పుట్టినరోజు సందర్భంగా ఏటా సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

సరుకుల పంపిణీ

ప్రజాశక్తి - శ్రీకాకుళం అర్బన్

నగరంలోని బలగమెట్టు సమీపాన గల అమ్మ ఫౌండేషన్‌లో డ్రైవర్ల దినోత్సవ వేడుకలు జిల్లా డ్రైవర్ల వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యాన ఘనంగా నిర్వహించారు. ఇందులో భాగంగా మంగళవారం అసోషియేషన అధ్యక్షులు రాడ గణపతి పేద విద్యార్థులకు నిత్యవసర సరుకులు, పుస్తకాలు, పళ్లు, కూరగాయలు అందజేశారు. కార్యక్రమంలో వైస్ ప్రెసిడెంట్ పర్ల రాము, ప్రధాన కార్యదర్శి పమ్మిన నరేష్, ఎస్.పి.శ్రీను, కిల్లి రాము, బోనెల శంకరరావు, నాగరాజు మురళి పాల్గొన్నారు.

పైపులైనుకు మరమ్మతులు

'ప్రజాశక్తి' కథనానికి స్పందన

ప్రజాశక్తి - బుర్జ

మండలంలోని కొలివలసలో ఉన్న అంబేద్కర్ గురుకులం.. కొరవడిన ఆశయం అనే శీర్షిక ప్రజాశక్తిలో కథనం ప్రచురితమైంది. దీనిపై స్పందించిన జిల్లా ఉన్నతాధికారులు గురుకులం ప్రిన్సిపాల్‌ను వివరణ కోరారు. ప్రధాన పైపులైన్ మరమ్మతులకు గురైందని ప్రిన్సిపాల్ డి.దేవేందర్ వివరించారుర. దీంతో పైపులైన్ మరమ్మతులు మంగళవారం చేపట్టారు. గురుకులం ప్రహరీ ఎత్తు తక్కువగా ఉన్నందున ముఖ్యంగా మూడుచోట్ల రంధ్రాలు ఏర్పడిన కారణంగా కుక్కలు లోపలికి ప్రవేశిస్తున్నాయని, వీటిని నిరోధించేందుకు చర్యలు తీసుకున్నామని తెలిపారు అలాగే జూనియర్ సీనియర్ల విద్యార్థుల మధ్య ఎటువంటి గొడవలు తలెత్తకుండా ఉపాధ్యాయులు కూడా అనునిత్యం పర్యవేక్షిస్తున్నామని తెలిపారు.


వాగ్వివాదానికి దిగిన సంఘ సభ్యులు

ఆర్థిక లావాదేవీలపై విభేదాలు

పొందూరు: మండల కేంద్రంలోని కంచికామాక్షి ఆలయ విశ్వబ్రాహ్మణ సేవా సంఘం సభ్యులు మధ్య ఆర్థిక లావాదేవీల విషయంలో వివాదం నెలకొంది. గత ఆలయ కమిటీ సభ్యులు భక్తులు అందించే విరాళాలు విషయంలో అవకతవకలకు పాల్పడినట్లు ప్రస్తుత సంఘం పొందూరు అధ్యక్ష, కార్యదర్శులు రాజారావు, వెంకటరావులు ఆరోపించారు. పాత కార్యవర్గం (పొందూరు, జి.సిగడాం మండలాల) అధ్యక్ష, కార్యదర్శులపై గతంలో తీవ్ర ఆరోపణలు వచ్చాయని, దీనికి స్పందించకపోవడంతో పొందూరు మండలానికి చెందిన విశ్వబ్రాహ్మణులు నూతనంగా కార్యవర్గం ఏర్పరుచుకున్నారు. మంగళవారం ఆలయంలో నిర్వహించిన విశ్వకర్మ జయంతి వేడుకల్లో ఇరు గ్రూపులకు చెందిన పరస్పరంగా మాట యుద్ధానికి దిగారు. ఈ సమయంలో స్థానిక నాయకులు రావడంతో ఇరు గ్రూపులు వెనక్కి తగ్గారు. పాత కార్యవర్గం అధ్యక్ష, కార్యదర్శులు యాత్రికుల విరాళాలల్లో అవకతవకలకు పాల్పడినట్లు తమ వద్ద ఆదారాలు ఉన్నాయని, వాటిని బయటపెడతామని పొందూరు నూతన కార్యవర్గ అధ్యక్ష, కార్యదర్శులు పేర్కొన్నారు.

బాలయోగి ఆశ్రమంలో చోరీ

పొందూరు: జిల్లాలో ఇటీవల పలుచోట్ల ఆలయాల్లో దొంగతనాలకు పాల్పడుతూ బంగారు, వెండి ఆభరణాలతో పాటు హుండీలు ఎత్తుకెళ్తున్న సంఘటనలు తరుచుగా జరుగుతున్నాయి. మండలంలోని నందివాడలో ఉన్న బాలయోగి ఆశ్రమం ప్రాంగణంలోని దుర్గాభవానీ సమేత పంచముకేశ్వర ఆలయంలో సోమవారం రాత్రి గుర్తుతెలియని వ్యక్తులు చోరీకి పాల్పడ్డారు. ఆలయంలో అమ్మవారి రెండుతులాల బంగారు మంగళ సూత్రం, తాడుతో పాటు, వెండి వస్తువులైన త్రిశూలం, అమ్మవారి కిరీటం, చేతి హస్తాలు, పాదాలు మెడలో ఆభరణాలు, శఠగోపం, దారపాత్ర, నాగభరణం వంటివి ఎత్తుకెళ్లారు. ఈ సంఘటనలో సుమారు రెండు తులాల బంగారంతో పాటు 8 కేజీల వెండి వస్తువులు దొచుకెల్లగా, వీటి విలువ సుమారు రూ.8లక్షలు వరకూ ఉంటుందని ఆలయ కమిటీ సభ్యులు, పురోహితులు త్రిమూర్తులు తెలిపారు. అలాగే ఆలయంలోని హుండీలను ఎత్తుకెళ్లి ఆలయం వెనుకభాగాన తెరిచి పడివేశారు. హుండీల్లోని నగదును పట్టుకుపోయారు. దీనిపై ఆలయం కమిటీ సభ్యులు పోలీసులకు ఫిర్యాదు చేయడంతో ఎస్ఐ సత్యనారాయణ ఆలయాన్ని సందర్శించి చోరీ జరిగిన తీరును పరిశీలించారు. ఆలయం వెనుకభాగం నుంచి లోపలకు చొరబడి గ్యాస్ కట్టర్లతో గజాలు, తాళాలు తొలగించి చోరీకి పాల్పడినట్లు పోలీసులు గుర్తించారు. క్లూస్‌టీం ఆలయానికి చేరుకుని వస్తువులపై, పరిసరాల్లోని వేలిముద్రలను పరిశీలించింది. ఎస్ఐ కేసు దర్యాప్తు చేస్తున్నారు.


పరిశీలిస్తున్న ఎస్ఐ సత్యనారాయణ


కబడ్డీ ఆడుతున్న ఎమ్మెల్యే రవికుమార్

క్రీడలతో స్నేహభావం

ఎమ్మెల్యే రవికుమార్

ప్రజాశక్తి- పొందూరు

క్రీడలు మానసిక ఉల్లాసాన్ని, క్రీడాస్ఫూర్తినే కాకుండా స్నేహభావాన్ని పెంపొందిస్తాయని ఎమ్మెల్యే కూన రవికుమార్ అన్నారు. మండల కేంద్రం లో వినాయక నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా కబడ్డీ యూత్ ఆధ్వర్యాన జిల్లాస్థాయి కబడ్డీ పోటీలను ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ క్రీడలను ప్రోత్సహించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపైనా ఉందన్నారు. 150 కోట్ల జనాభా ఉన్న భారతదేశం నుంచి ఒలింపిక్స్‌లో ఒక్క బంగారు పతకం రాకపోవడం దురదష్టకరమన్నారు. టిడిపి ప్రభుత్వం క్రీడలకు, క్రీడాకారులకు ప్రాధాన్యతనిస్తుందని, బడ్జెట్‌లో క్రీడలకు అధిక నిధులు కేటాయిస్తున్నామని తెలిపారు. మొదటి కూతకు వెళ్లి పోటీలను ప్రారంభించారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు ఎ.రాము. బలగ శంకరబాస్కర్, శ్రీరంగనాయకులు, బాడాన గిరి, అనకాపల్లి విజయలక్ష్మి, కె.శాంతారాం, శ్రీనివాసరావు పాల్గొన్నారు.


సమీక్షిస్తున్న ఆర్‌డిఒ భరత్ నాయక్

ఇళ్ల నిర్మాణాలు వేగవంతం

ఆర్‌డిఒ భరత్ నాయక్

ప్రజాశక్తి- పలాస

మండలంలోని రామకృష్ణాపురం లేఅవుట్‌లో నిర్మిస్తున్న ఇళ్లను వేగవంతం చేయాలని ఆర్‌డిఒ భరత్ నాయక్ ఆదేశించారు. తహశీల్దార్ కార్యాలయంలో హౌసింగ్ అధికారులతో మంగళవారం సమీక్షించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రామకృష్ణాపురం లేఅవుట్ పరిధిలో 1955 ఇళ్లు నిర్మించాల్సి ఉండగా, 449 ఇళ్లు నిర్మించారని తెలిపారు. మిగిలిన లబ్ధిదారులకు ఇళ్ల నిర్మాణాలపై తగు, సలహాలు అందించి పూర్తి చేసే విధంగా చర్యలు చేపట్టాలన్నారు. నిర్మాణం చేపట్టే లబ్ధిదారులకు త్వరతగతిన బిల్లులు చెల్లించే విధంగా చర్యలు చేపడతామన్నారు. సమావేశంలో తహశీల్దార్ బి.సత్యం, అర్బన్ హౌసింగ్ ఎఇ రాజమోహన్ పాల్గొన్నారు.


గుడ్లను పరిశీలిస్తున్న ఎంపిడి వెంకటరమణ

పాడైన గుడ్లు పెడుతున్నారు

ప్రజాశక్తి- సోంపేట

మధ్యాహ్న భోజన పథకంలో తమకు పాడైన గుడ్లను పెడుతున్నారని సోంపేట బాలికోన్నత పాఠశాల విద్యార్థులు అధికారులకు ఫిర్యాదు చేశారు. మంగళవారం స్థానిక ఎంపిడిఒ వెంకటరమణ పాఠశాలలను సందర్శించారు. ఈ సందర్భంగా విద్యార్థినులకు అందిస్తున్న మధ్యాహ్న భోజనాలను పరిశీలించారు. భోజనాల నాణ్యతపై విద్యార్థులను ప్రశ్నించగా, తమకు పాడైన కోడిగుడ్లను వడ్డిస్తున్నారని ఫిర్యాదు చేశారు దీనిపై హెచ్‌ఎంను వివరణ కోరగా, తమకు పాడైన గుడ్లే పంపిణీ చేస్తున్నారని చెప్పారు. దీనిపై ఉన్నతాధికారులకు తెలియజేసి చర్యలు తీసుకుంటామన్నారు. ప్రభుత్వం నిర్దేశించిన మెనూ ప్రకారం, నాణ్యమైన భోజనాలను అందించాలని ఉపాధ్యాయులకు, వంట కార్మికులకు సూచించారు.


వినతిపత్రం అందజేస్తున్న వైసిపి నాయకులు

రైతుబజారు ఏర్పాటు చేయాలి

ప్రజాశక్తి- ఇచ్ఛాపురం

ఇచ్ఛాపురంలో రైతుబజార్ ఏర్పాటుకు చేయాలని వైసిపి నాయకులు కోరారు. ఈ మేరకు డిటి గురుప్రసాద్‌ను మంగళవారం కలిసి వినతిపత్రం అందజేశారు. మార్కెట్, రెవెన్యూ కార్యాలయం సమీపంలో రైతు బజారు ఏర్పాటు స్థలం అందుబాటులో ఉన్నాయని అన్నారు. రైతులందరికీ ఈ-క్రాప్ నమోదు చేయాలన్నారు. బీమాకు రైతులకు అవసరమైన దస్తావేజులు అందజేయాలన్నారు. వైసిపి ప్రభుత్వ హయాంలో హయాంలో పంటల బీమా పథకంలో అప్పటి ప్రభుత్వం రైతుల తరపున ప్రీమియం చెల్లిందని గుర్తు చేశారు. కార్యక్రమంలో వైసిపి నాయకులు నర్తు నరేంద్ర యాదవ్, సాడి శ్యాంప్రసాద్‌రెడ్డి, కారింగి మోహనరావు, వైస్ ఎంపిపి దువ్వు వివేకానందరరెడ్డి, సల్ల దేవరాజు, సర్పంచ్‌లు నీలాపు సారథిరెడ్డి, గుజ్జు ఢిల్లీరావు పాల్గొన్నారు.

విద్యుత్ సమస్యలు పరిష్కరించాలి

టెక్కలి రూరల్ : మండలంలో రావివలస పంచాయతీ పరిధిలో విద్యుత్ సమస్యలను పరిష్కరించాలని జనసేన జిల్లా సంయుక్త కార్యదర్శి అనపాన జనార్ధన్‌రెడ్డి కోరారు. ఈ మేరకు విద్యుత్‌శాఖ ఎఇ తమ్మినేని ఈశ్వరరావును మంగళవారం కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రావివలసకు ప్రత్యేక ఫీడర్, ఎబి స్విచ్ ఏర్పాటు చేయాలని కోరారు. చిన్ననారాయణపురం, దామోదరపురంలో ఇళ్లపై వేలాడుతున్న ఎల్‌టి లైన్ స్థానంలో కేబుల్ వైర్లు వేయాలని విన్నవించారు.

కుక్కలను నియంత్రించాలి

ప్రజాశక్తి- పలాస

మండలంలో కుక్కల సంచారం ఎక్కువుగా ఉన్నాయని, వాటిని నియంత్రించాలని రెంటికోట సర్పంచ్ శాసనపురి తిరుమలరావు కోరారు. ఎంపిపి ఉంగ ప్రవీణ అధ్యక్షతన మంగళవారం మండల సమావేశం నిర్వహించారు. ప్రతి వీధిలోనూ 20 నుంచి 30 కుక్కల వరకు నివాస గృహాలు చుట్టూ తిరుగుతున్నాయని అన్నారు. వాహనదారులకు, పాదచారులకు వెంటబెడుతూ వారికి కాట్లు వేయడం వల్ల ఎంతో పిల్లలు, పెద్దలు భయాందోళన చెందుతున్నారని అన్నారు. దీనిపై అధికారులు ప్రత్యేక దృష్టి సారించి కుక్కల నియంత్రణకు చర్యలు చేపట్టాలని కోరారు. కుక్కల నివారణకు తాము ఎవరికి ఫిర్యాదు చేయాలో తెలియడం లేదని, అందువల్ల ఈ సమావేశ ద్వారా సంభందిత అధికారులకు సమాచారం అందిస్తున్నాని అన్నారు. గర్భిణులకు పుట్టింటికి వచ్చిన తరువాత ప్రభుత్వం అందిస్తున్న పౌష్టికాహారం అందించడానికి పేర్లు నమోదు చేయడం



అధికారులను నిలదీస్తున్న సాయికృష్ణ

లేదని అన్నారు. మండల ప్రత్యేక ఆహ్వానితుడు ఉంగ సాయికృష్ణ మాట్లాడుతూ మండల సమఖ్య ఎన్నిక జరిగే సమయంలో టిడిపి నాయకులు సమఖ్యంలో ఎంఎంఎస్ అధ్యక్షులుగా ఎలా ఎన్నుకుంటారని వెలుగు ఎపిఎం మల్లేశ్వరరావుపై అగ్రహం వ్యక్తం చేశారు. ఎమ్మెల్యే గౌతు శిరీష ఇచ్చిన హామీని నిలబెట్టుకుంటూ శివారు ప్రాంతాలకు నీరు అందించినందుకు రైతులు తరుపున ధన్యవాదాలు తెలిపారు. అమలకుడియా సర్పంచ్ కొర్ల శిరీష, పెదంచల సర్పంచ్ వరిశ రామారావు మాట్లాడుతూ వీరభద్రాపురంలో సింగిల్ ఫేస్ విద్యుత్ సరఫరా కావడంతో గ్రామస్తులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. నాలుగేళ్లగా ఫిర్యాదులు చేస్తున్నా ఎందుకు పట్టించుకోవడంలేదని విద్యుత్ శాఖ అధికారులపై మండిపడ్డారు. 24 గంటల పాటు విద్యుత్ సరఫరా చేస్తామని చెప్పి తరుచూ విద్యుత్ సరఫరా నిలిపివేయడంతో అధికారులను నిలదీశారు. హౌసింగ్‌పై టిడిపి నాయకులు ఇచ్చిన జాబితా వాళ్లకే బిల్లులు చేసేందుకు సిద్ధమవుతున్నారని, హౌసింగ్ శాఖలో అవకతవకలు పాల్పడితే పరిణామాలు తీవ్రంగా ఉంటాయని ఉంగ సాయికృష్ణ, రెంటికోట సర్పంచ్ తిరుమలరావు హెచ్చరించారు. గ్రామాల్లో ప్రజాప్రతినిధులకు సమాచారం ఇవ్వకుండా ఇష్టారాజ్యంగా అధికారులు వ్యవహరిస్తున్నారని బొడ్డపాడు సర్పంచ్ తామాడ మదన్ ఆగ్రహం వ్యక్తం చేశారు. సమావేశంలో ఎంపిడిఒ ఎన్.రమేష్‌నాయుడు, వైస్ ఎంపిపిలు తలగాన శ్రీరామ్మూర్తి, సవర దాలమ్మ, అధికారులు, సర్పంచ్‌లు, ఎంపిటిసిలు పాల్గొన్నారు. అనంతరం సాయికృష్ణకు ఎంపిపి ఛాంబర్‌లో ఎంపిపి ఉంగ ప్రవీణ, వైస్ ఎంపిపిలు తలగాన శ్రీరామ్మూర్తి, సవర దాలమ్మ, ఎంపిడిఒ ఎన్.రమేష్ నాయుడు, మండల పంచాయతీ విస్తీర్ణాధికారి మెట్ట వైకుంఠరావు జన్మదిన శుభాకాంక్షులు తెలిపారు.

నులిపురుగుల నివారణ మాత్రల పంపిణీ

పొందూరు: జాతీయ నులిపురుగల దినోత్సవం సందర్భంగా మండలంలోని తాడివలస పిహెచ్‌సి పరిధిలో 95 శాతం మంది విద్యార్థులకు డీవార్మింగ్ మాత్రలను పంపిణీ చేసినట్లు వైద్యాధికారి రమేష్‌నాయుడు తెలిపారు. ప్రభుత్వ, ప్రయివేటు పాఠశాలలు, కళాశాలలో కలిపి మొత్తం 7,299 మంది విద్యార్థులకు గాను 6,911 మందికి మాత్రలు వేశామన్నారు. అలాగే జూనియర్ కళాశాలలో ప్రిన్సిపాల్ మల్లేశ్వరరావు మాత్రలు వేశారు.

నందిగాం : నందిగాం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలల విద్యార్థులకు అదనపు డిఎంహెచ్‌ఒ తాడేల శ్రీకాంత్ ను నిలుపురుగు నివారణ మాత్రలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు వై.హరిబాబు, డిపిఎంఒ వి.సురేష్, టిబి ప్రోగ్రాం కో-ఆర్డినేటర్ పి.శ్రీనివాసరావు, సిహెచ్‌ఒ ధాతారాం పాల్గొన్నారు.

ఇచ్ఛాపురం : మండలంలోని టి.బరంపురం పంచాయతీ కె.శాసనం అంగాన్వాడీ, ఎలిమెంటరీ స్కూల్ విద్యార్థులకు నులిపురుగల నిర్మూలన మాత్రలను ఎంపిపి బోర పుష్ప పంపిణీ చేశారు.

జి.సిగడాం : జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, మోడల్ స్కూల్ విద్యార్థులకు మండల ప్రత్యేకాధికారి రాజేంప్రసాద్ నులుపుగుల నిర్మూలన మాత్రలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఎంఇఒ అరసాడ రవి, మండల పంచాయతీ అధికారి శ్రీనివాసరావు, పొగిరి రాము, విఆర్‌ఒ భూపతి నర్సింగరావు, సిహెచ్‌ఒ శివప్రసాద్ పాల్గొన్నారు.

నౌపడ : మండలంలోని దండుగోపాలపురం జెడ్‌పి ఉన్నత పాఠశాలలో హెచ్‌ఎం కె.చైతన్య విద్యార్థులకు విద్యార్థులకు నులిపురుగుల నివారణ మాత్రలను పంపిణీ చేశారు. డి.జి.పురం ప్రాథమిక ఆస్పత్రి ఇఒ నాగేశ్వరరావు ఆధ్వర్యాన 286 మంది విద్యార్థులకు మాత్రలు వేశారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు భాస్కరరావు, వీరభద్రరావు, లక్ష్మీకాంతం, తిరుపతిరావు, ఆదికేశవరెడ్డి, లక్ష్మి, నాగేశ్వరరావు, పార్వతి, ఉమ, పాల్గొన్నారు.

పలాస : మండలంలోని బొడ్డపాడులో నులిపురుగుల నిర్మూలనకు మాత్రలను టిడిపి తెలుగు యువత మండల అధ్యక్షుడు కిక్కర ఢిల్లీరావు, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు పంపిణీ చేశారు.


పొందూరు : విద్యార్థులకు మాత్రలు వేస్తున్న ప్రిన్సిపాల్ మల్లేశ్వరరావు

పాతపట్నం : మండలంలోని కొరసవాడ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు హెచ్‌ఎం సింహాచలం నులిపురుగుల నిర్మూలన మాత్రలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఆరోగ్య కార్యకర్త టి.లక్ష్మణరావు, ఎం.అన్నపూర్ణ, ఆశా కార్యకర్తలు బి.కామేశ్వరి, పి.ఈశ్వరమ్మ, జి.రాములమ్మ పాల్గొన్నారు.

పోలాకి : ఆరోగ్య విస్తరణాధికారి రవికుమార్ పోలాకి పిహెచ్‌సి ఆధ్వర్యాన డీ వర్మింగ్ డే సందర్భంగా విద్యార్థులకు నులుపురుగల నిర్మూల మాత్రలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో శ్రీమంగం శేఖర్‌బాబు, బరాటం లక్ష్మి, ఎంఎల్ హెచ్‌పిలు, ఎఎన్‌ఎంలు పాల్గొన్నారు.

సోంపేట : స్థానిక జిల్లా పరిషత్ బాలికోవన్నత పాఠశాలలో విద్యార్థినులకు నులుపురుగుల నిర్మూలన మాత్రలను ఎకంపిడిఒ బి.వెంకటరమణ, తహశీల్దార్ అప్పలస్వామి, ఇఒ శాంతకుమారిలు పంపిణీ చేశారు.


రణస్థలం రూరల్ : రోగులకు పళ్లు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే ఈశ్వరరావు

ఘనంగా ప్రధాని జన్మదిన వేడుకలు

రణస్థలం రూరల్: ప్రధాని మోడీ జన్మదిన సందర్భంగా కొండములగాం కమ్యూనిటీ హెల్త్ సెంటర్‌లో చికిత్స పొందుతున్న రోగులకు పళ్లు, రొట్టెలను ఎమ్మెల్యే ఎన్.ఈశ్వరరావు పంపిణీ చేశారు. కార్యక్రమంలో సర్పంచ్ నడుకుదిటి రజని, కూటమి నాయకులు లెంక అప్పలనాయుడు, ముప్పిడి సురేష్, వెలిచేటి సురేష్ కుమార్, పిన్నింటి భానోజీ నాయుడు, మధుబాబు, పి.వి.రత్నం, దన్నాన సత్తిబాబు, వైద్యులు ప్రసన్నలక్ష్మి, లలిత, కె.రత్నకుమార్, పద్మావతి పాల్గొన్నారు.

పాతపట్నం ప్రధాని మోడీ జన్మది వేకలను ఎమ్మెల్యే మామిడి గోవిందరావు తన క్యాంప్ కార్యాలయంలో నిర్వహించారు. కేక్‌ను కట్ చేసి అందరికీ పంచిపెట్టారు. కార్యక్రమంలో హిరమండలం ఎంపిపి ప్రతినిధి తూలుగు తిరుపతిరావు, పాతపట్నం మండల అధ్యక్షులు పైల బాబ్జి, సైలాడ సతీష్ పాల్గొన్నారు. బిజెపి నాయకులు సిరిపురం తేజేశ్వరరావు క్యాంప్ కార్యాలయంలో ప్రధాని మోడీ జన్మదిన వేడుకలను నిర్వహించారు. కార్యకర్తల నడుమ కేక్‌ను కట్ చేసి అందరికీ పంచిపెట్టారు. కార్యక్రమంలో జిల్లా కార్యవర్గ కన్వీనర్ రవివర్మ, పడాల షణ్ముఖరావు పాల్గొన్నారు.

ఇచ్ఛాపురం : పట్టణంలో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. స్థానిక వికెపి ఫంక్షన్ హాల్‌లో జిల్లా కార్యదర్శి వి.కృష్ణప్రసాద్ ఆధ్వర్యాన కేక్‌ను కట్‌సి అందరికీ పంచిపెట్టారు. అనంతరం ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న రోగులకు పళ్లు, రొట్టెలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో మంగి లక్ష్మి, మార్కండేయ, గోపాల్, జోగారావు, నీలవేణి పాల్గొన్నారు.

కోటబొమ్మాళి: ప్రధాని మోడీ పుట్టిన రోజు వేడుకలను కొత్తమ్మతల్లి ఆలయంలో నిర్వహించారు. కార్యక్రమంలో బిజెపి అధ్యక్షుడు మెట్ట తిరుమలరావు, మెట్ట మన్మథరావు, ఉప్పాడ శ్యామలరావు తదితరులు పాల్గొన్నారు.

వైద్య శిబిరానికి స్పందన

కంచిలి : మండలలోని గోకర్ణపురం పంచాయతీ ఆర్.ఉప్పరపేటలో ట్రూ హాండ్స్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యాన మంగళవారం ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. సంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు డాక్టర్ కృష్ణంరాజు ఆధ్వర్యాన రాగోలు జెమ్స్ సౌజన్యంతో వైద్యులు రోగులకు వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులను పంపిణీ చేశారు. అలాగే పరిసరాల పరిశుభ్రతపై అవగాహన కల్పించారు.

ఈశ్వరరావు జన్మదిన వేడుకలు

సోంపేట: జనసేన రాష్ట్ర జాయింట్ సెక్రెటరీ బైపిల్లి ఈశ్వరరావు జన్మదిన వేడుకలను ఆయన స్వగ్రామం ఇసుకలపాలెంలో మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జనసేన నియోజకవర్గ సమన్వయకర్త దాసరి రాజు సమక్షంలో కేక్ కటింగ్ చేసి అనంతరం మొక్కలు నాటారు. కార్యక్రమంలో జి రాజు, భాస్కరరావు, బీన ప్రదీప్ పాల్గొన్నారు.


డ్రోన్‌తో పిచికారీ చేస్తున్న ఉద్యోగులు

డ్రోన్‌తో దోమల మందు పిచికారీ

ఇచ్ఛాపురం: పురపాలక సంఘం పరిధిలోని మురుగు కాలువల అవుట్ లెట్లలో నిల్వ ఉన్న నీటిలో దోమల లార్వాను అరికట్టే మందును డ్రోన్ ద్వారా మంగళవారం పిచికారీ చేశారు. మున్సిపల్ కమిషనర్ రమేష్ ఆధ్వర్యాన కలెక్టరేట్ నుంచి వచ్చిన ప్రయివేటు ఏజెన్సీ ద్వారా రెండుచోట్ల జిబిసి కాలనీలో అవుట్ లెట్, ఆర్‌టిఒ కార్యాలయం ఎదురుగా ఉన్న అవుట్ లెట్‌లో పిచికారీ చేశారు. కార్యక్రమంలో శానిటరీ ఇన్‌స్పెక్టర్ ఉపేంద్ర, సచివాలయ వార్డు శానిటేషన్ అండ్ ఎన్విరాన్‌మెంట్ సెక్రటరీలు పాల్గొన్నారు.


ఆమదాలవలస : మాట్లాడుతున్న లీలారాణి

పౌష్టికాహారం పంపిణీ

కొత్తూరు : పౌష్టికాహార మాసోత్సవాల్లో భాగంగా ఆకులతంపర అంగన్వాడీ కేంద్రంలో ఐసిడిఎస్ ప్రాజెక్టు అధికారి యు.విమలకుమారి గర్భిణులకు, బాలింతలకు మంగళవారం పౌష్టికాహారాన్ని పంపిణీ చేశారు. పౌష్టిహారం సక్రమంగా తీసుకుంటే ఆరోగ్యంగా ఉంటారని అన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ నగల్ల అప్పన్న, కార్యదర్శి విక్టోరియా రాణి, సూపర్‌వైజర్ ఈశ్వరమ్మ, వి.శ్రీనివాసరావు, ప్రభావతి పాల్గొన్నారు.

మందస : మండలంలోని హరిపురం సెక్టర్ వన్ బేతాళపురంలో మంగళవారం పౌష్టికాహార మసోత్సవాలు నిర్వహించారు. ఈ సందర్భంగా గర్భిణులకు, బాలింతలకు సిడిపిఒ వసుంధాదేవి పౌష్టికాహారాన్ని పంపిణీ చేశారు. సర్పంచ్ మామిడి సింహాద్రి, ఎంపిటిసి మోహనరావు, సూపర్‌వైజర్ మంగమ్మ పాల్గొన్నారు.

ఆమదాలవలస : పౌష్టికాహారంతో సంపూర్ణ ఆరోగ్యం సాధ్యమని చీమలవలస సర్పంచ్ సనపల చల్లనాయుడు అన్నారు. మంగళవారం మండలంలోని తొగరాం సెక్టార్ పరిధిలోని చీమలవలస అంగన్వాడీ కేంద్రంలో పౌష్టికాహార మాసోత్సవాన్ని నిర్వహించారు. సూపర్‌వైజర్ లీలారాణి మాట్లాడుతూ గర్భిణులు క్రమం తప్పకుండా పౌష్టికాహారం తీసుకోవాలని సూచించారు. రక్తహీనత గురించి వివరించారు. తృణధాన్యాలు మునగాకు ఆకుకూరలు కూరగాయలు తీసుకోవడం వల్ల పోషణ కలుగుతుందని వివరించారు.

ఇచ్ఛాపురం : మున్సిపాలిటీలోని 21వ వార్డు అంగన్వాడీ సెంటర్‌లో పౌష్టికాహార మాసోత్సవాల్లో భాగంగా గర్భిణులకు, బాలింతలకు పౌష్టికాహారాన్ని అందించారు. కార్యక్రమంలో కౌన్సిలర్ ప్రతినిధి కాళ్ల జైదేవ్, సిడిపిఒ నాగరాణి, సూపర్‌వైజర్ సుజాత, అంగన్వాడీ కార్యకర్తలు కాళ్ల జయ, ఉమారాణి, ఆశా కార్యకర్త రామలక్ష్మి, సచివాలయం సిబ్బంది సుమతి పాల్గొన్నారు.

ఆలయాల్లో సిసి కెమెరాల ఏర్పాటు

టెక్కలి రూరల్ : ఆలయాల్లో సిసి కెమెరాలు అమర్చాలని సిఐ అంబటి విజయకుమార్ అన్నారు. స్థానిక పోలీస్‌స్టేషన్‌లో ఆలయాలకు సంబంధించిన పూజారులతో, కమిటీ మెంబర్లతో మంగళవారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఇటీవల తరచూ ఆయాల్లో, ఇళ్లల్లో జరుగుతున్న చోరీల గురించి తెలియజేశారు. అలాగే ఆలయాల్లో, ఇళ్లల్లో విలువైన వస్తువులను ఉంచరాదని సూచించారు. బంధువుల ఇంటికి, యాత్రలకు వెళ్లేటప్పుడు పోలీసులకు సమాచారం అందజేయాలన్నారు. లాక్డ్ హౌస్ మానిటరింగ్ సిస్టం కెమెరాలు అమర్చి నిఘా పెడతామని తెలిపారు.

పొందూరు: మండలం పరిధిలోని ఆలయాల్లో పటిష్ట భద్రతకు సిసి కెమెరాలను ఏర్పాటు చేయాలని ఎస్‌ఐ సత్యనారాయణ పేర్కొన్నారు. పొందూరు పోలీస్‌స్టేషన్‌లో పలు గ్రామాలకు చెందిన ఆలయ


టెక్కలి రూరల్ : మాట్లాడుతున్న సిఐ విజయకుమార్

కమిటీ సభ్యులతో సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయాల్లో ఇటీవల చోరీలు జరుగుతున్నాయని, ఈ చోరీలను నియంత్రిచేందుకు, చోరీలకు పాల్పడిన వారిని గుర్తించేందుకు తప్పనిసరిగా సిసి కెమెరాలను ఏర్పాటు చేయాలని సూచించారు. అలాగే ఆలయాల్లో పెద్ద ఎత్తున విలువైన బంగారు, వెండి ఆభరణాలను ఉంచరాదని తెలిపారు.


పోస్టర్‌ను పరిశీలిస్తున్న కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్

దోమల నియంత్రణపై ప్రచారం

ప్రజాశక్తి- శ్రీకాకుళం అర్బన్

స్వచ్ఛతా హీ సేవా కార్యక్రమంలో భాగంగా హర్షవల్లి లయన్స్ క్లబ్ ఆధ్వర్యాన దోమల నియంత్రణకు విస్తృతం చేసేందుకు సిద్ధమైంది. దీని కోసం ముద్రించిన పోస్టర్‌ను నగర కార్పొరేషన్ కార్యాలయంలో కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ మంగళవారం ఆవిష్కరించారు. కార్యక్రమంలో క్లబ్ అధ్యక్షులు బి.జగన్నాథ నాయుడు, వ్యవస్థాపక అధ్యక్షులు కె.ఎన్.ఎస్.వి ప్రసాద్ (హారికా ప్రసాద్) పాల్గొన్నారు.


ఆందోళన చేస్తున్న విఎఒలు

బకాయిలు చెల్లించాలి

కొత్తూరు: విఒఎలకు బకాయిపడిన వేతనాలను తక్షణమే చెల్లించాలని విఒఎల సంఘం జిల్లా ఉపాధ్యక్షులు ఎర్రయ్య, మండల అధ్యక్ష, కార్యదర్శులు కె.శ్రీను, పి.బాలామణి డిమాండ్ చేశారు. ఈ మేరకు మండలంలోని వసప సామాజిక భవనంలో విఒఎలతో మంగళవారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఆరు నెలలుగా వేతనాలు లేక ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. వేతనాలకు సంబంధించి అనేక పర్యాయాలు వినతిపత్రాలు అధికారులకు, ప్రభుత్వానికి ఇచ్చినా స్పందించకపోవడం సరికాదన్నారు. కాలపరిమితి సర్క్యులర్ రద్దు చేయాలన్నారు. అలాగే ఉద్యోగ భద్రత కల్పించాన్నారు. హెచ్‌ఆర్ పాలసి అమలు చేయాలన్నారు. రూ.10 లక్షల గ్రూప్ ఇన్స్యూరెన్స్ సౌకర్యం కల్పించాన్నారు. సమావేశంలో మణి, సోమేష్, పుష్పవతి, ప్రేమకుమారి, లక్ష్మి, బెనర్జీ, చందు పాల్గొన్నారు.


విగ్రహానికి పూలమాలలు వేస్తున్న వేణుగోపాల్

మైనార్టీల అభ్యున్నతికి రామస్వామి కృషి

శ్రీకాకుళం అర్బన్ : బిసి, ఎస్‌సి, ఎస్‌టి, మైనారిటీల అభ్యున్నతికి పెరియార్ రామస్వామినాయకర్ అహర్నిశలు కృషి చేశారని ఎపిడబ్ల్యుజెఎఫ్ రాష్ట్ర కార్యదర్శి, ప్రెస్‌క్లబ్ అధ్యక్షులు కొంక్యాన వేణుగోపాల్ అన్నారు. కొంక్యాన గోవిందరాజులు ఛారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యాన నగరంలోని జ్యోతీరావు పూలే పార్కులో రామస్వామి నాయకర్ 145వ జయంతిని మంగళవారం నిర్వహించారు. ముందుగా రామస్వామి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళ్లర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ దేశంలో దక్షిణాది రాష్ట్రాల ప్రజల హక్కులు కోసం, అట్టడుగు వర్గాల అభివృద్ధికి నిరంతరం శ్రమించిన నాయకులు కొనియాడారు. మహిళల హక్కులకు నిరంతరం పోరాటం చేసిన గొప్ప నాయకుడని అన్నారు. కార్యక్రమంలో బిసి పార్కు కోశాధికారి గుత్తు చిన్నారావు, అధ్యక్షుడు ఎం.ఎ.బేగ్, అదపాక రాంబాబు, కొంక్యాన ట్రస్టు సభ్యులు కొంక్యాన శివశంకర్ పాల్గొన్నారు.

మాజీ ఎమ్మెల్యే పరామర్శ

లావేరు : మండలంలోని గుమ్మడాంకు చెందిన వైసిపి నాయకులు ముప్పిడి శ్రీరాములు తండ్రి సూర్యనారాయణ చెయ్యి విరిగిపోయింది. విషయం తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే కిరణ్ కుమార్ మంగళవారం వారిని పరామర్శించారు. ఆరోగ్య విషయాలు అడిగి తెలుసుకున్నారు. ఈయన వెంట ఎంపిటిసి సంగం, మండల అధ్యక్షుడు జగ్గారోతు తవిటినాయుడు, సర్పంచ్ ప్రతినిధి దుర్గాసి ధర్మారావు, నాగం కనకరాజు, పి.రమణ, రాజబాబు, రాంబాబు, మహంతి సత్యనారాయణ ఉన్నారు.


అవగాహన కల్పిస్తున్న సిఐ నాగరాజు

హెల్మెట్ ధారణ తప్పనిసరి

శ్రీకాకుళం అర్బన్: ద్విచక్ర వాహనాలు నడిపేటప్పుడు తప్పనిసరిగా హెల్మెట్‌ను ధరించాలని ట్రాఫిక్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ వి.నాగరాజు అన్నారు. నగరంలోని ఏడు రోడ్ల కూడలి వద్ద వాహనదారులకు హెల్మెట్ వాడకంపై మంగళవారం అవగాహన కల్పించారు. హెల్మెట్ ధరించని వాహనదారులకు చాక్లెట్లు పంచిపెట్టారు. హెల్మెట్ లేని ప్రయాణం ప్రమాదకరమన్నారు. అపరాధ రుసుం కింద రూ.1035 విధించనున్నట్లు హెచ్చరించారు. చాలా ప్రమాదాల్లో హెల్మెట్ లేకపోవడం వల్లే మరణాలు సంభవిస్తున్నాయని, ప్రాణాలకు రక్షణ కోసం హెల్మెట్ వాడకం తప్పనిసరి అని అన్నారు. విధిగా ప్రతి వాహనదారుడు డ్రైవింగ్ లైసెన్స్ కలిగి ఉండాలని స్పష్టం చేశారు. ట్రిపుల్ రైడ్ లేకుండా చూడాల న్నారు. యువత ఇటువంటి ప్రయాణాలు చేయడంపై తల్లిదండ్రులకు సమాచారం అందజేస్తామన్నారు. వారు స్పందించి ప్రమాదాల నివారణలో భాగంగా సహకరించా లన్నారు. కార్యక్రమంలో ట్రాఫిక్ సిబ్బంది పాల్గొన్నారు.